


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 265 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 1 ఫిబ్రవరి 2026 | వెల : 4/-




## గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు

- వ్యోమగాముల భద్రత దృష్ట్యా మానవరహిత రాకెట్ల ప్రయోగం
- మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడి
- రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామన్న ఇస్రో ఛైర్మన్

## అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం

# ప్రదర్శించవద్దు

- బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా మన అభ్యర్థులు ఉండాలి
- అమెరికా నుంచి జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న రేవంత్ రెడ్డి
- మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్న ముఖ్యమంత్రి
- ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే
- రెబల్స్ విషయంలో మాట్లాడి స్వయంగా సమన్వయం చేసుకోవాలి



హైదరాబాద్

బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ జూమ్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని అన్నారు. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే అన్నారు. రెబల్స్ విషయంలో మాట్లాడి స్వయంగా సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలని స్పష్టం - మిగతా3లో



## నోటీసు ద్వారా నా గౌరవానికి

# భంగం కలిగించారు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో నందినగర్‌లో కేసీఆర్ విచారణ
- జూబ్లీహిల్స్ ఏసీపీకి కేసీఆర్ లేఖ
- తమకు చట్ట ప్రకారం నోటీసులు ఇవ్వలేదని వెల్లడి
- అధికారులతో సిట్ చీఫ్ సమావేశం
- సిట్ విచారణకు మాజీ సీఎంగా సహకరిస్తాను
- మాకు చట్ట ప్రకారం నోటీసులు ఇవ్వలేదు
- సిట్ నోటీసులపై నేతలు, న్యాయవాదులతో కేసీఆర్ సమాలోచనలు
- సిట్ విచారణకు కేసీఆర్ హాజరయ్యే అవకాశం
- జూబ్లీహిల్స్ ఏసీపీకి మాజీ సీఎం కేసీఆర్ లేఖ

హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసుల విచారణకు హాజరు అవుతానని మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో విచారణకు అందుబాటులో ఉంటానని కేసీఆర్ చెప్పినట్లు సమాచారం. మధ్యాహ్నం మూడు గంటల నుంచి పోలీసులు విచారించనున్నారు. ఐతే రెండోసారి ఇచ్చిన నోటీసును నందినగర్‌లోని నివాసం గోడకు అతికించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. - మిగతా3లో

## భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకాలు

- అమెరికా రిటైర్డ్ అధికారి కీలక వ్యాఖ్యలు
- సొంత ప్రయోజనాలకు రాజీపడి ఏ దేశం కూడా ఇతర దేశాలతో చర్చలు జరపబోదని వ్యాఖ్య
- 50 శాతం సుంకాలు విధించడం ట్రంప్ మూర్ఖత్వపు మనస్తత్వానికి నిదర్శనమని ఆగ్రహం
- భారత్, రష్యా దశాబ్దాలుగా మిత్ర దేశాలుగా కొనసాగుతున్నాయని వ్యాఖ్య

3లో



## మోదీ ప్రభుత్వంతో సయోధ్య కోరుకుంటున్నాం

- బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి
- బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి నిధులు వచ్చేలా కృషి చేయాలని సూచన
- బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలన్న పొన్నం ప్రభాకర్



## ఒక్క రోజులో కిలో వెండికి లక్ష రూపాయల నష్టం



- షాక్ అవుతున్న ఇన్వెస్టర్లు!
- నిన్న 25% పతనమైన వెండి ధర
- వెండిని హోల్డ్ చేయాలా లేదా ప్రాఫిట్ బుక్ చేయాలా అనే సందిగ్ధంలో ఇన్వెస్టర్లు
- డాలర్ బలపడటంతో బంగారం, వెండి ధరలు పతనం



# ముగిసిన మేడారం జాతర

- జనాన్ని వీడి వనంలోకి వన దేవతల ప్రవేశం
- డప్పు, డోలు వాయిద్యాలతో వనదేవతల వనప్రవేశం
- గద్దెల వద్ద పూజల అనంతరం వనదేవతల వనప్రవేశం
- ఈనెల 28న వనం వీడి జనంలోకి వచ్చిన వనదేవతలు

మేడారం

మేడారం మహాజాతర నాలుగో రోజు ముగిసింది. శనివారం గద్దెల వద్ద పూజల అనంతరం రాత్రి వనదేతవలు వన ప్రవేశం చేశారు. డప్పు, డోలు వాయిద్యాలతో పూజారులు వనదేవతలను గద్దెల నుంచి కన్నెపల్లి, చిలకల గూడ ప్రాంతాలకు తీసుకెళ్లారు. చిలుకలగుట్టకు సమ్మక్కను, కన్నెపల్లికి సారలమ్మను, పూనుగుండ్లకు (మహబూబాబాద్) పగిడిద్దరాజు తరలించారు. గద్దెల పరిసరాల్లో విద్యుత్ దీపాలు నిలిపివేసి పూజారులు వన ప్రవేశం చేయించారు. ఈ నేపథ్యంలో ఉదయం నుంచి భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. జంపన్నవాగులో - మిగతా3లో

## పురపోరులో

# రియల్ గురి

- ఛైర్మన్ పదవులపై కన్ను!
- పురపాలిక ఎన్నికల్లో స్థిరాస్తి వ్యాపారుల పెరుగుతున్న ప్రభావం
- రాజకీయ రంగప్రవేశానికి భూమిక
- ఛైర్మన్ పదవులపై కన్ను
- హైదరాబాద్‌తో బలమైన అనుసంధానం
- రాజకీయాలపై వ్యాపార ముద్ర




హైదరాబాద్

పురపాలిక ఎన్నికలు సమీపించిన వేళ వికారాబాద్ జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ ఎన్నికల్లో రాజకీయ పార్టీలకే కాకుండా స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) వ్యాపారుల పాత్ర మరింత కీలకంగా మారిందని తెలుస్తోంది. తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ పురపాలికల్లో మొత్తం వందకు పైగా వార్డులు ఉండగా, వాటిలో 30 నుంచి 40 వార్డుల్లో స్థిరాస్తి వ్యాపారుల ప్రభావం స్పష్టంగా కనిపించనుంది. నేరుగా బరిలోకి దిగడం, లేదా అనుచరులను రంగంలోకి దించడం ద్వారా ఎన్నికల ఫలితాలను తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని - మిగతా3లో




## చరిత్ర సృష్టించనున్న నిర్మలా సీతారామన్!

- వరుసగా 9వసారి బడ్జెట్
- కేంద్ర బడ్జెట్-2026కు సర్వం సిద్ధం
- ఆదివారం పద్దు ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి
- మొరార్జీ దేశాయ్ రికార్డుకు చేరువలో
- చిదంబరం రికార్డు సమం

## టీఎంసీ ప్రభుత్వం దేశంలోనే అత్యంత అవినీతిమయం

- మమత ప్రభుత్వంపై అమిత్ షా ఫైర్..
- దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం మమతా బెనర్జీదే
- ఇంత అవినీతికి పాల్పడే ప్రభుత్వం మరొకటి లేదు
- ప్రమాదం జరిగిన 32 గంటల తర్వాతగానీ మంత్రి అక్కడకు చేరుకోలేదు



# పోలీసుల తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**లక్నో:** పోలీసులు జరుపుతున్న ఎన్‌కౌంటర్లపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో పోలీసులు పలువురు నిందితుల కాళ్లపై కాల్పులు జరిపి, వాటిని ఎన్‌కౌంటర్లుగా చిత్రీకరించే ధోరణిపై అలహాబాద్ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. నిందితుల కాళ్లపై కాల్పులు జరపవచ్చని పోలీసు అధికారులకు ఏవైనా మౌఖిక లేదా లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేశారా? అని రాష్ట్ర డీజీపీ, హోం సెక్రటరీని కోర్టు ప్రశ్నించింది. ఈ తరహా ఘటనలపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని యూపీ ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకోవడానికో లేదా నిందితులకు బుద్ధి చెప్పాలనే ఉద్దేశంతో శిక్షగా వారి కాళ్లపై కాల్పులు జరుపుతున్నట్లు కనిపిస్తున్నదని ధర్మాసనం పేర్కొంది. చట్టాన్ని పరిరక్షించాల్సిన వారే ఇలాంటి చర్యలకు పాల్పడటం గమనార్హమని వ్యాఖ్యానించింది. శిక్షించే అధికారం కేవలం న్యాయస్థానాలకే ఉంటుందని, పోలీసులకు కాదని కోర్టు స్పష్టం చేసింది. ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థల విధులు స్పష్టంగా నిర్వచించారని కోర్టు గుర్తుచేసింది. న్యాయ వ్యవస్థ పరిధిలోకి పోలీసులు చొరబడటం ఎంతమాత్రం సహించబోమని, ఇది రాజ్యాంగ విరుద్ధమని కోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది.

**చిన్నపాటి నేరాలకూ తూటాలేనా?**



దొంగతనం లాంటి చిన్నపాటి నేరాల్లో కూడా పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ, వాటిని ఎన్‌కౌంటర్లుగా సృష్టిస్తున్నారని న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ ఎన్‌కౌంటర్లలో గాయపడిన ముగ్గురు నిందితుల బెయిల్ పిటిషన్లను విచారించే సందర్భంలో ఈ వ్యాఖ్యలు వచ్చాయి. ఈ ఘటనల్లో ఏ ఒక్క పోలీసు అధికారికి కూడా గాయం కాలేదనే విషయాన్ని కోర్టు ప్రస్తావించింది. .

# చరిత్ర సృష్టించనున్న నిర్మలా సీతారామన్!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భారత పార్లమెంటరీ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించడానికి సిద్ధమయ్యారు. ఆదివారం (ఫిబ్రవరి 1, 2026) ఆమె పార్లమెంట్‌లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇది ఆమెకు వరుసగా తొమ్మిదో బడ్జెట్ కావడం విశేషం. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ ఆర్థిక మంత్రి కూడా వరుసగా తొమ్మిది సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్ట లేదు. ఈ ఘనత సాధించిన తొలి వ్యక్తిగా, తొలి మహిళా ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ చరిత్రకెక్కను న్నారు. దేశంలో అత్యధిక కాలం నిరంతరాయంగా ఆర్థిక మంత్రిగా కొనసాగుతున్న రికార్డును కూడా ఆమె సొంతం చేసుకున్నారు.

**వరుసగా 9వ సారి**

నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది తొమ్మిదోసారి. ఇప్పటివరకు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధికంగా 10 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే ఆయన వరుసగా ప్రవేశపెట్టలేదు. వేర్వేరు సమయాల్లో అందించారు. మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరం మొత్తం 9 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. కానీ ఆయన కూడా వరుసగా చేయలేదు. నిర్మలా సీతారామన్ రేపు బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా చిదంబరం రికార్డును సమం చేయనున్నారు. అంతేకాదు, వరుసగా బడ్జెట్‌లు ప్రవేశపెట్టే విషయంలో మొరార్జీ దేశాయ్ (6 వరుస బడ్జెట్‌లు), మన్మోహన్ సింగ్ (5 వరుస బడ్జెట్‌లు), యశ్వంత్ సిన్హా, అరుణ్ జైట్లీ వంటి దిగ్గజాలను ఆమె ఎప్పుడో దాటేశారు.

**సుదీర్ఘ కాలం ఆర్థిక మంత్రిగా**

నిర్మలా సీతారామన్ మరో అరుదైన రికార్డును కూడా సొంతం చేసుకున్నారు. ఆమె 2019 మే 31న ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2026 జనవరి 31 నాటికి ఆమె ఈ పదవిలో 6 ఏళ్ల 8 నెలలు పూర్తి చేసుకున్నారు. గతంలో సి.డి. దేశ్‌ముఖ్ సుమారు 6 ఏళ్ల 2 నెలల పాటు నిరంతరాయంగా ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు నిర్మల ఆ రికార్డును బద్దలు కొట్టి, అత్యధిక కాలం వరుసగా ఆర్థిక మంత్రిగా పనిచేసిన వ్యక్తిగా నిలిచారు. మన్మోహన్ సింగ్ 5 ఏళ్లు, అరుణ్ జైట్లీ 4 ఏళ్ల 8 నెలలు, యశ్వంత్ సిన్హా 4 ఏళ్ల 4 నెలలు ఈ పదవిలో ఉన్నారు. నిర్మలా సీతారామన్ బాధ్యతలు చేపట్టిన సమయంలో ప్రపంచాన్ని కొవిడ్-19 కుదిపేసింది. ఆ తర్వాత భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు




తలెత్తాయి. ఈ సవాళ్లన్నింటినీ ఎదుర్కొని ఆమె భారత ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించారు. ఆమె హయాంలోనే భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించింది.

**మధురై నుంచి నార్త్ బ్లాక్ వరకు**

నిర్మలా సీతారామన్ వ్యక్తిగత ప్రస్థానం విషయానికి వస్తే, ఆమె 1959 ఆగస్టు 18న తమిళనాడులోని మధురైలో జన్మించారు. తిరుచిరాపల్లిలోని సీతాలక్ష్మి రామస్వామి కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. ఢిల్లీలోని ప్రతిష్టాత్మక జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో మాస్టర్స్, ఎంఫిల్ చేశారు. లండన్‌లో పీడబ్ల్యూసీ, బీబీసీ వరల్డ్ సర్వీస్‌లో పనిచేశారు. హైదరాబాద్‌లో 'ప్రణవ' అనే పాఠశాలను స్థాపించారు. 2008లో బీజేపీలో చేరి, 2010లో అధికార ప్రతినిధి అయ్యారు. 2014లో కామర్స్ మంత్రిగా, 2017లో రక్షణ మంత్రిగా, 2019లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె భర్త ప్రముఖ ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్. వారికి ఒక కుమార్తె ఉంది.

**బడ్జెట్ ముచ్చట్లు - రికార్డులు**

బడ్జెట్ ప్రసంగాల విషయంలోనూ నిర్మలమ్మది ప్రత్యేక శైలి. 2020 ఫిబ్రవరి 1న ఆమె ఏకంగా 2 గంటల 40 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేశారు. ఇది ఇప్పటికీ రికార్డే. 1977లో హిరుభాయ్ ఎం.పటేల్ కేవలం 800 పదాలతో బడ్జెట్ ప్రసంగం ముగించారు. ఇది అతి చిన్న ప్రసంగం. 2019లో ఆమె బ్రిటిష్ సంప్రదాయమైన 'బ్రీఫ్‌కేస్'ను పక్కనపెట్టారు. భారతీయ సంప్రదాయమైన ఎర్రటి వస్త్రంతో కూడిన 'బహీ ఖాతా'ను తీసుకొచ్చారు. 2021 నుంచి పేపర్ వాడకం తగ్గించి, 'ట్యాబ్లెట్' ద్వారా డిజిటల్ బడ్జెట్‌ను చదవడం ప్రారంభించారు.

**సమయం మారింది, తేదీ మారింది**

బడ్జెట్ చరిత్రలో జరిగిన కీలక మార్పులను ఒకసారి పరిశీలిద్దాం. 1999 వరకు బడ్జెట్‌ను సాయంత్రం 5 గంటలకు ప్రవేశపెట్టేవారు (బ్రిటిష్ కాలమానం ప్రకారం). యశ్వంత్ సిన్హా దానిని ఉదయం 11 గంటలకు మార్చారు. అప్పటి నుంచి అదే కొనసాగుతోంది. 2016 వరకు ఫిబ్రవరి చివరి రోజున బడ్జెట్ ఉండేది. కానీ అరుణ్ జైట్లీ హయాంలో (2017లో) దానిని ఫిబ్రవరి 1వ తేదీకి మార్చారు. దీనివల్ల ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం మొదలయ్యే సరికి నిధుల కేటాయింపు ప్రక్రియ పూర్తవుతుంది.

# మహా ఉపముఖ్యమంత్రిగా సునేత్ర ప్రమాణస్వీకారం

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ శుక్రవారం (జనవరి 31)న ప్రమాణ స్వీకారం చేశారు. మహారాష్ట్ర ఇన్‌చార్జ్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమెతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందేతో పాటు ఎన్‌సీపీకి చెందిన పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. దివంగత అజిత్ పవార్ ఆకస్మిక మృతితో ఖాళీ అయిన ఉప ముఖ్యమంత్రి పదవికి ఆయన భార్య సునేత్రా పవార్‌ను ఎంపిక చేశారు. దీంతో ఆమె మహారాష్ట్ర తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు. సునేత్ర మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడు, ఎన్‌సీపీ నాయకులు 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ నినాదాలు చేశారు. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది. మరోవైపు, ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సునేత్ర పవార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. "మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఎన్నికైన సునేత్ర పవార్‌కు శుభాకాంక్షలు. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళ కావడం విశేషం. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆమె అవిశ్రాంతంగా కృషి చేస్తారని, దివంగత అజిత్‌దాదా పవార్ ఆశయాలను నెరవేరుస్తారని నేను విశ్వసిస్తున్నాను" అని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**ప్రభుత్వ స్థిరత్వాన్ని కొనసాగించేందుకు ఈ నిర్ణయం**

అయితే, ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముందు విధానభవన్‌లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో సునేత్రా పవార్‌ను ఎన్‌సీపీ శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ నాయకత్వం తీసుకున్న నిర్ణయం



అనంతరం సాయంత్రం 5 గంటలకు రాజ్‌భవన్‌లో ఆమె ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమెతో ప్రమాణం చేయించగా, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు హాజరై ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. దివంగత అజిత్ పవార్ మరణానంతరం ఏర్పడిన రాజకీయ పరిస్థితుల్లో పార్టీ ఐక్యతను కాపాడుతూ, ప్రభుత్వ స్థిరత్వాన్ని కొనసాగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌సీపీ నేతలు తెలిపారు. సునేత్రా పవార్‌కు రాజకీయ అనుభవం ఉన్న కుటుంబ నేపథ్యం ఉండటంతో పాటు, పార్టీ కార్యకలాపాల్లో కూడా ఆమె చురుకుగా పాల్గొంటూ వచ్చారు. అనేక ప్రచారాలకు నాయకత్వం వహించిన సునేత్ర సునేత్రా పవార్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారిగా రాజకీయ బరిలోకి దిగారు. ఆమె పెద్ద కుమారుడు పార్థ్ పవార్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో మావల్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన తర్వాత రాజకీయాలకు దూరంగా ఉన్నారు. చిన్న కుమారుడు జయ్ వ్యాపారవేత్తగా కొనసాగుతున్నారు. ఇదిలా ఉండగా, 2010లో సునేత్రా 'ఎన్విరాన్‌మెంట్ ఫోరం ఆఫ్ ఇండియా' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, ఎకో విలేజ్ మోడల్ అమలు వంటి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు. నీటి సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ, కరవు నివారణపై అనేక ప్రచారాలకు నాయకత్వం వహించారు. అదే విధంగా శరద్ పవార్ స్థాపించిన విద్యా సంస్థ 'విద్యా ప్రతిష్ఠాన్'కు ట్రస్టీగా కూడా ఆమె సేవలందిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో సస్టెయినబిలిటీ, సామాజిక ఆవిష్కరణలపై భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించారు. బారామతి హైటెక్ టెక్స్‌టైల్ పార్క్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తూ 15 వేలకుపైగా గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించారు. అలాగే నిర్మల్ గ్రామ పథకం ద్వారా 86 గ్రామాల్లో స్వయం సహాయక బృందాల ఉద్యమానికి నేతృత్వం వహించారు. కాగా ఇప్పుడు సునేత్రా పవార్ ఇప్పుడు ఎన్‌సీపీని ఏకతాటిపై నిలబెట్టే సవాలును ఎదుర్కొంటున్నారు. బీజేపీ, ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేనతో సమన్వయం కొనసాగిస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఆమెపై ఉంది.

## గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు



తొలి మానవరహిత అంతరిక్ష ప్రయాణ మిషన్ 'గగన్‌యాన్'కు సిద్ధమవుతున్నామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన 8 వేలకు పైగా ప్రయోగాలు సఫలమయ్యాయని తెలిపారు. వ్యోమగాముల భద్రత దృష్ట్యా మూడు మానవ రహిత రాకెట్‌లను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామని, గగన్‌యాన్ మిషన్ విజయవంతం చేయడమే అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. రెండో మానవరహిత రాకెట్ ప్రయోగం ఈ ఏడాది చివరలో ఉంటుందని తెలిపారు. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ చేపట్టగా, ఈ ప్రాజెక్టు తుది దశకు చేరిందని అన్నారు. మానవ సహిత స్పేస్ మిషన్‌లో భాగంగా మార్చిలో వ్యోమమిత్ర రోబోను అంతరిక్షంలోకి పంపనున్నారు. కాగా, 2027లో చేపట్టనున్న గగన్‌యాన్ మిషన్ కోసం వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా ఎంపికైన విషయం తెలిసిందే.

## ఒక్క రోజులో కిలో వెండికి లక్ష రూపాయల నష్టం..

వెండి మార్కెట్‌లో ఒక్క రోజులోనే భారీ దెబ్బ తగిలింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో వెండి ధరలు 25% పడిపోయి, కిలోకు దాదాపు రూ.1 లక్ష నష్టం జరిగింది. రికార్డు గరిష్ట స్థాయికి చేరిన తర్వాత వెంటనే ఈ పతనం ఇన్వెస్టర్లను తీవ్రంగా కంగారు పెట్టింది. ఇప్పుడు వెండిని హోల్డ్ చేయాలా, లాభాలు బుక్ చేయాలా లేదా మరిన్ని హెచ్చరికలు తీసుకోవాలా అని అందరూ ఆలోచనలో పడ్డారు. ఎంసీఎక్స్ వెండి ధరలు ఈ వారం ప్రారంభంలో రూ.4 లక్షల స్థాయికి చేరుకున్నాయి. కానీ నిన్న ఒక్క రోజులోనే రూ.3 లక్షల స్థాయికి దిగివచ్చాయి. ఇది వెండి చరిత్రలోనే అతిపెద్ద రోజువారీ పతనాల్లో ఒకటి. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ వెండి 28% తగ్గి 85 డాలర్లకు చేరింది (గరిష్ఠం 121.60 డాలర్లు). బంగారం కూడా 9% పడిపోయింది. ఈ పతనానికి ప్రధాన కారణం... అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫెడ్ చైర్‌గా కెవిన్ వార్ష్‌ను ఎంపిక చేయడంతో ఫెడ్ స్వతంత్రతపై భయాలు తగ్గాయి. దీంతో, డాలర్ ఇండెక్స్ గత సంవత్సరం మే తర్వాత అతిపెద్ద రోజువారీ పెరుగుదల నమోదు చేసి 97కి చేరింది. బలమైన డాలర్ వల్ల బంగారం, వెండి ధరలు తగ్గాయి. ఇవి డాలర్ ధర పరిధిలో ఉండటం వల్ల విదేశీ కొనుగోలుదారులకు ఖరీదైనవి అవుతాయి. బంగారం పతనం వెండిని మరింత దెబ్బతీసింది. జేఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ రిపోర్ట్ ఏం చెబుతోందటే... ఇప్పటికే వెండిని హోల్డ్ చేస్తున్న వారు రూ.3 లక్షల కింద స్టాప్ లాస్ ఉంచాలని సూచిస్తోంది.

## భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకాలు



భారతదేశం తన సొంత ప్రయోజనాలను కాదని, అమెరికా చెప్పే ప్రతిదానికి తలాడించదని యూఎస్ రిటైర్డ్ ఆర్మీ కల్నల్, రక్షణ రంగ నిపుణుడు డగ్లస్ మాక్‌గ్రెగర్ అన్నారు. సొంత ప్రయోజనాలకు రాజీపడి ఏ దేశం కూడా ఇతర దేశాలతో చర్చలు జరపబోదని అన్నారు. రష్యాతో వ్యాపారం చేస్తోందన్న కారణంతో భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు 50 శాతం సుంకాలు విధించడం ట్రంప్ మూర్ఖ మనస్తత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. కొంతకాలంగా అమెరికా, భారత్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలపై డగ్లస్ స్పందిస్తూ, అమెరికా ఎప్పుడూ కూడా ప్రపంచ దేశాలు తమకు అనుకూలంగా ఉండాలని కోరుకుంటుందని, లేదంటే వ్యతిరేకంగా ఉన్నాయని భావిస్తుందని అన్నారు. అమెరికా చెప్పే ప్రతి అంశంతో లేదా అమెరికా చేసే ప్రతి దానితో భారత్ ఎప్పుడూ ఏకీభవించాలని చూడవద్దని అన్నారు. దశాబ్దాలుగా భారత్, రష్యా మిత్ర దేశాలుగా కొనసాగుతున్నాయని, ఇప్పుడు వాటిని కలిసి వ్యాపారం చేయవద్దంటే అవి అమెరికాను వ్యతిరేకించే అవకాశం ఉందని అన్నారు. "మీరు రష్యాతో వ్యాపారం చేస్తే కనుక మేం మీకు వ్యతిరేకం" అనేది మూర్ఖత్వమని అన్నారు. మలేసియా వంటి దేశాలు అమెరికాతో వాణిజ్య ఒప్పందం కోసం తమ ముఖ్య విధానాల విషయంలో కూడా రాజీపడాల్సి వచ్చిందని అన్నారు. ప్రపంచ దేశాలపై బెదిరింపులకు పాల్పడుతూ ఇష్టారీతిన సుంకాలు విధిస్తే అది అమెరికాకే నష్టమని అన్నారు.

## టీఎంసీ ప్రభుత్వం దేశంలోనే అత్యంత అవినీతిమయం



పశ్చిమ బెంగాల్‌లోని, మమతా బెనర్జీ ఆధ్వర్యంలో నడుస్తున్న టీఎంసీ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిప్పులు చెరిగారు. దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం మమతా బెనర్జీదే అని వ్యాఖ్యానించారు. ప.బెంగాల్, సిలిగురిలో శనివారం జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని టీఎంసీ పాలనను తీవ్రంగా తప్పుబట్టారు. "భారత సరిహద్దు (పశ్చిమ బెంగాల్) ప్రాంతంలో కంచె ఏర్పాటు చేసేందుకు బీఎస్ఎఫ్‌కు భూమి అవసరం. సరిహద్దులో కంచె ఏర్పాటు చేసేందుకు స్థలం కావాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కోరాం. ఈ అంశంపై ఇప్పటికే మమతకు ఏడుసార్లు లేఖలు రాశాం. చివరకు నేనే నేరుగా మమత కార్యాలయానికి వెళ్లి మరీ భూమి గురించి అడిగా. కానీ, ఇంతవరకు భూమి కేటాయించలేదు. బెంగాల్‌లోని ప్రతి వర్గం ఒకరితో ఒకరు గొడవ పడేలా చేసి, ఐకమత్యాన్ని దెబ్బతీయడంలో మమత సిద్ధహస్తురాలు. దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం మమతా బెనర్జీది. ఇంత అవినీతికి పాల్పడే ప్రభుత్వం మరొకటి లేదు. ఆనందపూర్ వేర్ హౌజ్‌లోని మోమో ఫ్యాక్టరీలో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన వారికి నా నివాళులు. ఇది ప్రమాదవశాత్తు జరిగింది కాదు. మమతా బెనర్జీ అవినీతి వల్ల జరిగిన ఘటన. ఈ ఫ్యాక్టరీలో ఎవరి డబ్బు ఉంది..? ఫ్యాక్టరీ ఓనర్ విదేశాలకు ఎలా వెళ్లారు..? ఆయనను ఎందుకు అరెస్టు చేయలేదు..? ప్రమాదం జరిగిన 32 గంటల తర్వాతగానీ మంత్రి అక్కడకు చేరుకోలేదు. ఈ ప్రమాదంపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మమత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాగా.. ఈ ఘటనలో 21 మంది కూలీలు మరణించారు.

# నోటీసు ద్వారా నా గౌరవానికి భంగం కలిగించారు

-మొదటిపేజీ తరువాయి

ఈ తరుణంలో జూబ్లీహిల్స్ ఏసీపీకి కేసీఆర్ లేఖ రాశారు. తమకు చట్ట ప్రకారం నోటీసులు ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. తనకు ఇచ్చిన నోటీసు అక్రమమని, నోటీసు ద్వారా తన గౌరవానికి భంగం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. నందినగర్‌లో తన నివాసానికి నోటీసు అంటించడం చెల్లదని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం నోటీసులు అంటించడం అక్రమమని మాజీ సీఎం అన్నారు. 160 పీఆర్‌సీ ప్రకారం తనకు నోటీసులు ఇచ్చే పరిధి ఏసీపీకి లేదని, తాను ఉండే ఎర్రవల్లిలో తన స్టేట్‌మెంట్ రికార్డు చేయాల్సి ఉంటుందని తెలిపారు. సిట్ విచారణకు మాజీ సీఎంగా, ప్రతిపక్షనేతగా నేను విచారణకు సహకరిస్తానని, రేపు మధ్యాహ్నం మూడు గంటలకు అందుబాటులో ఉంటానని లేఖలో పేర్కొన్నారు. రేపు ఉదయం ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు కేసీఆర్ రానున్నారు.

**అధికారులతో సిట్ చీఫ్ సమావేశం**

కేసీఆర్ లేఖ నేపథ్యంలో మరోసారి సిట్ సమావేశమైంది. రేపు మధ్యాహ్నం మూడు గంటలకు కేసీఆర్ విచారణ దృష్ట్యా అధికారులతో సిట్ చీఫ్ సమావేశమయ్యారు.

**ప్రశ్నావళి సిద్ధం**

ఒకవేళ కేసీఆర్ విచారణకు హాజరైతే అడగాల్సిన ప్రశ్నావళిని సిట్ ఇప్పటికే సిద్ధం చేసుకున్నట్లుగా సమాచారం. ముఖ్యంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు పునర్నియామకానికి సంబంధించిన నోట్ ఫైల్ ఆధారంగా ఆయన్ని ప్రశ్నించే అవకాశం ఉంది. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో విశ్రాంత అధికారిని ఇంటెలిజెన్స్ విభాగానికి ఓఎస్‌డీగా నియమించడంలోనే కుట్ర ఉందనే కోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆ పార్టీ నేతలు, లాయర్లతో ఎర్రవల్లిలో సమాలోచనలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావులు నిన్నటి నుంచి ఎర్రవల్లిలోనే ఉన్నారు. రేపటి సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) విచారణ అంశంపై చర్చిస్తున్నారు.

**జూబ్లీహిల్స్ ఏసీపీకి కేసీఆర్ లేఖ**

ఫోన్ ట్యాపింగ్ కేసులో రేపు మధ్యాహ్నం 3 గంటలకు నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్ విచారణకు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంలో జూబ్లీహిల్స్ ఏసీపీకి కేసీఆర్ లేఖ రాశారు. తమకు చట్ట ప్రకారం నోటీసులు ఇవ్వలేదని అన్నారు. తనకు ఇచ్చిన నోటీసు అక్రమమని, నోటీసు ద్వారా తన గౌరవానికి భంగం కలిగించారని లేఖలో పేర్కొన్నారు. రేపు ఉదయం ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు కేసీఆర్ రానున్నారు.

**నల్ల జెండాలతో నిరసనలు, ధర్నాలు**

మరోవైపు రేపు శాంతియుత పద్ధతిలో నిరసనలకు బీఆర్‌ఎస్ పిలుపునిచ్చింది. సిట్, ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసనలకు బీఆర్‌ఎస్ పిలుపునిచ్చింది. బైక్ ర్యాలీలు, నల్ల జెండాలతో నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా జిల్లాల నేతలు ఎక్కడిక్కడే నిరసన చేపట్టాలని ఆదేశించింది. హైదరాబాద్‌లోని బీఆర్‌ఎస్ నేతలు, శ్రేణులు తెలంగాణ భవన్‌కు రావాలని సూచనలు చేసిది.


**సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు**

నోటీసులను నందినగర్‌లోని కేసీఆర్ నివాసం గోడకు సిట్ అతికించడంపై బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆయన స్వయంగా తానుంటున్న నివాసం అడ్రస్‌తో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అతికించి పైశాచిక ఆనందాన్ని పొందడం దారుణమని అన్నారు. ఇది అహంకారం కాకపోతే మరింకేమిటి! అని కేటీఆర్ మండిపడ్డారు.

**పోలీసులకు ఎస్‌వోపీపై అవగాహన ఉందా?**

65 సంవత్సరాలు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలనేటువంటి నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ అసహనం వ్యక్తం చేశారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్‌వోపీ) మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా సీఎం చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నింటినీ ఛేదిస్తామని ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని కేటీఆర్ తెలిపారు. సమయం వచ్చినప్పుడు ప్రజాక్షేత్రంలోనే వారికి బుద్ధి చెబుతారని తెలిపారు.

# ఎర్రవల్లి వర్సెస్ జూబ్లీహిల్స్



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో గురువారం చోటుచేసుకున్న పరిణామాలు అత్యంత వేగంగా, నాటకీయంగా సాగాయి. గురువారం ఉదయం సిట్ అధికారులు నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి నోటీసులు అందజేయడంతో మొదలైన ఈ ప్రక్రియ, సాయంత్రానికి కేసీఆర్ ఇచ్చిన ఘాటైన సమాధానంతో కొత్త మలుపు తీసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని పోలీసులు కోరగా, కేసీఆర్ మాత్రం తన లిఖితపూర్వక సమాధానంలో చట్టపరమైన అంశాలను ప్రస్తావిస్తూ నో చెప్పారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం చివరి దశలో ఉండటంతో తానే అభ్యర్థులకు బి-ఫారాలు కేటాయించాల్సి ఉందని, అందుకే హాజరుకాలేనని స్పష్టం చేశారు.కేసీఆర్ తన సమాధానంలో కేవలం ఎన్నికల బిజీనే కాకుండా, చట్టంలోని కీలక నిబంధనలను గుర్తు చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు పిలవకూడదని, వారి నివాసంలోనే విచారించాలని ఉన్న నిబంధనను ఆయన తన రక్షణ కవచంగా మార్చుకున్నారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే నివసిస్తున్నానని, అక్కడికే వచ్చి విచారించుకోవచ్చని ఆయన ఆఫర్ ఇచ్చారు. దీంతో పోలీసులు ఆయనను జూబ్లీహిల్స్ ఏసీబీ కార్యాలయానికి రప్పించాలనే ప్రాథమిక ఆలోచనను తాత్కాలికంగా పక్కన పెట్టాల్సి వచ్చింది.కేసీఆర్ ఇచ్చిన సమాధానం కేవలం సమాచారం మాత్రమే కాదు, అందులో లోతైన న్యాయపరమైన అంశాలు ఉన్నాయి. ఆయన నివాస స్థలం ఎక్కడ? విచారణ ఎక్కడ జరపాలి? అనే విషయాలపై స్పష్టత కోసం సిట్ అధికారులు ఇప్పుడు న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నారు. శుక్రవారం విచారణ ఉండదని స్పష్టమైపోయింది. సిట్ ఈ మేరకు కేసీఆర్ కు సమాచారం ఇచ్చింది. అయితే, తదుపరి నోటీసులు ఎప్పుడు ఇస్తారు? అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకునే లోపే విచారణ ముగించాలని ప్రభుత్వం భావిస్తుందా, లేక ఎన్నికల తర్వాతే దీనిపై దృష్టి పెడుతుందా అనేది వేచి చూడాలి.బీఆర్‌ఎస్ ఈ నోటీసులను రాజకీయ కక్షసాధింపుగా మలిచి సానుభూతి పొందాలని చూస్తుంటే, కాంగ్రెస్ మాత్రం అక్రమాలను బయటపెడుతున్నామనే సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్తోంది. నామినేషన్ల చివరి రోజైన శుక్రవారాన్ని కేసీఆర్ ఎంచుకోవడం వెనుక, క్యాడర్‌లో నైతిక బలాన్ని పెంచే ఉద్దేశం కూడా ఉందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మొత్తానికి, విచారణ వాయిదా పడటం అనేది ప్రస్తుతానికి కేసీఆర్‌కు తాత్కాలిక ఊరటనిచ్చినప్పటికీ, సిట్ మాత్రం ప తదుపరి నోటీసుల కోసం రంగం సిద్ధం చేస్తోంది. మరో వైపు కేసీఆర్ తన సమాధానంలో కేవలం రాజకీయ కారణాలనే కాకుండా, చట్టంలోని కీలక నిబంధనలను కూడా ప్రస్తావించారు.సీఆర్‌పీసీ సెక్షన్ 160ని ఉటంకిస్తూ, దర్యాప్తు అధికారులు సాక్షులను లేదా విచారించాల్సిన వ్యక్తులను ఎక్కడ విచారించాలనే విషయాన్ని గుర్తు చేశారు. 65 ఏళ్లు పైబడిన వాళ్లను దివ్యాంగులను, నివసించే ప్రాంతం కాకుండా ఇతర చోట్ల విచారణ నిమిత్తం పిలవకూడదని చట్టం చెబుతోందని ఆయన తెలిపారు. చట్టం ప్రకారం 65 ఏళ్లు పైబడిన వ్యక్తిని దర్యాప్తు బృందం వారు నివసించే చోటే విచారించాల్సి ఉంటుందని అన్నారు. ఈ నిబంధన మేరకు తనను విచారించాలనుకుంటే సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామంలోని తన నివాసానికి రావాలని పోలీసులకు సూచించారు. అధికారుల వీలును బట్టి మరో తేదీని ఖరారు చేయాలని, ముందస్తు నోటీసుతో తన నివాసానికి వచ్చి విచారణ జరపవచ్చని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశానని, ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా ఉన్నానని కేసీఆర్ తన లేఖలో నొక్కి చెప్పారు. ఈ దేశపు బాధ్యతాయుతమైన పౌరుడిగా దర్యాప్తుకు తన పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా దర్యాప్తు సంస్థలు అడిగే ప్రశ్నలకు సమాధానమిచ్చేందుకు తాను సిద్ధమని, అయితే అది చట్టం కల్పించే వెసులుబాటు మేరకు తన ఇంట్లోనే జరగాలని ఆయన కోరారు. భవిష్యత్‌లో నోటీసులు ఏవైనా ఉంటే తన ఎర్రవల్లి నివాసానికే పంపాలని సూచించారు.

# రిజిస్ట్రేషన్ల శాఖలో కీలక మార్పులు




నిజామాబాద్ : తెలంగాణ రిజిస్ట్రేషన్ల శాఖలో దశాబ్దాల నాటి పాత పద్ధతులకు ప్రభుత్వం స్వస్తి పలికింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు ఎత్తైన గద్దెలపై కూర్చునే సంప్రదాయాన్ని రద్దు చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై అధికారులు సామాన్యుల తరహాలోనే నేలపై టేబుల్, కుర్చీ వేసుకుని విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రజలకు, అధికారులకు మధ్య దూరాన్ని తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే.. అద్దె భవనాల్లో నడుస్తున్న కార్యాలయాలను తక్షణమే ప్రభుత్వ భవనాల్లోకి తరలించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని కేంద్రాల్లో ఇప్పటికే గద్దెలను తొలగించి, సొంత భవనాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేశారు.తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్ల శాఖలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పాత సంప్రదాయాలకు స్వస్తి పలుకుతూ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టింది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఉన్నతాధికారుల హోదాను ప్రదర్శించే గద్దె సంప్రదాయాన్ని రద్దు చేయడంతో పాటు.. అన్ని కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకే తరలించాలని నిర్ణయించింది. ప్రజలకు, అధికారులకు మధ్య దూరాన్ని తగ్గించి పారదర్శకమైన పాలన అందించడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశం.రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్ కూర్చునే చోట ఒక ఎత్తైన గద్దెను నిర్మించి.. దాని చుట్టూ ఎరుపు రంగు వస్త్రం కప్పడం బ్రిటిష్ కాలం నాటి ఆచారంగా వస్తోంది. డాక్యుమెంట్ల పరిశీలన సమయంలో అధికారులు ఎత్తులో కూర్చోవడం వల్ల సామాన్య ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారనే అభిప్రాయం వ్యక్తమైంది. దీనిపై స్పందించిన రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హన్మంతు, రెండు వారాల క్రితమే కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ఇకపై సాధారణ టేబుల్, కుర్చీ వేసుకుని నేలపైనే కూర్చొని విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో ఇప్పటికే ఈ గద్దెలను తొలగించారు.రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల వల్ల ఖజానాపై భారీగా భారం పడుతోంది. దీనిని నివారించేందుకు ఇకపై ఏ శాఖా కార్యాలయం కూడా అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ అర్బన్, రూరల్, బోధన్, భీమ్‌గల్ వంటి పలు ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రైవేటు భవనాల్లోనే నడుస్తున్నాయి. వీటన్నింటికీ ప్రభుత్వ భవనాలను కేటాయించాలని జిల్లా రిజిస్ట్రార్ ప్రసూన ఇప్పటికే కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భవనాల్లోకి మారడం వల్ల కేవలం అద్దె ఆదా అవ్వడమే కాకుండా.. ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించే వీలుంటుంది. పార్కింగ్ సమస్యలు, వెయిటింగ్ హాల్స్ లేకపోవడం వంటి ఇబ్బందులకు తావుండదు. నిజామాబాద్ అర్బన్ వంటి కొన్ని చోట్ల సాంకేతిక కారణాల వల్ల జాప్యం జరుగుతున్నప్పటికీ.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సరళతరం చేస్తూ.. డిజిటల్ సేవలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. కార్యాలయాల తరలింపు పూర్తయితే సామాన్యులకు సేవలు మరింత వేగంగా అందుతాయని భావిస్తున్నారు.

## ముగిసిన మేడారం జాతర

-మొదటిపేజీ తరువాయి

పుణ్యస్నానాలు చేసి పులకించారు. చివరిరోజు కావడంతో భక్తులతో మేడారం కిటకిటలాడుతోంది. ఈ నెల 28న వనం వీడి జనంలోకి వచ్చిన వనదేవతలు ఇవాళ మళ్లీ వారివారి స్థానాలకు చేరుకున్నారు. రేపు ఆదివారం కావడంతో మేడారంలో రేపు కూడా రద్దీ కొనసాగనుంది.

## మోదీ ప్రభుత్వంతో సయోధ్య కోరుకుంటున్నాం

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంతో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సయోధ్య కోరుకుంటోందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వచ్చే కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించేలా రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు కృషి చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలని ఆకాంక్షించారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమేం కావాలో ఎప్పటి నుంచో అడుగుతున్నామని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరుతున్నామని అన్నారు. తెలంగాణ పట్ల ప్రధాని నరేంద్ర మోదీ చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. గతంలో తెలంగాణ పుట్టుకనే ఆయన అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఏమీ అడగబోమని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అహంకారం ప్రదర్శించిందని, తాము మాత్రం సఖ్యత కోరుకుంటున్నామని అన్నారు. బడ్జెట్‌లో తమ ప్రతిపాదనలకు కేంద్రం అంగీకరించాల్సిందేనని స్పష్టం చేశారు. భారత ఫ్యూచర్ సిటీకి కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నిలిచిపోయిన ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపాలని అన్నారు.

## అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దు

-మొదటిపేజీ తరువాయి

చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పురపోరులో 'రియల్' గురి

-మొదటిపేజీ తరువాయి

సమాచారం. ఎన్నికల్లో నేరుగా పోటీ చేసి గెలవకపోయినా, రిజర్వేషన్ విధానం ప్రకారం ఛైర్మన్ పదవులు దక్కించుకోవచ్చన్న లెక్కలతో చాలామంది వ్యాపారులు ముందడుగు వేస్తున్నారు. వార్డుల ఫలితాల ఆధారంగా బలమైన కౌన్సిలర్ల మద్దతు సాధిస్తే, తర్వాత ఛైర్మన్ ఎన్నికలో కీలక పాత్ర పోషించవచ్చన్నది వారి వ్యూహం. అందుకే ఇప్పటి నుంచే అన్ని విధాలా సిద్ధమవుతూ రాజకీయ సమీకరణాలను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**తాండూరులో హడావుడి**

తాండూరులో ఒక ప్రముఖ స్థిరాస్తి వ్యాపారి ఎన్నికల గోదాలోకి దిగకముందే తన వ్యూహాన్ని అమలు చేశారు. పోటీ చేయనున్న వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి, స్థానిక సమస్యలపై చర్చించారు. ఓటు బ్యాంకు ఉన్న నాయకులను గుర్తించి వారికి తాయిలాలు ముట్టజెప్పినట్లు ప్రచారం సాగుతోంది. ఇదే పట్టణంలో ప్రధాన పార్టీ అభ్యర్థికి దీటుగా మరో పార్టీ నుంచి స్థిరాస్తి వ్యాపారి బరిలోకి దిగుతున్నారని సమాచారం. దీంతో తాండూరులో పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారింది.

**వికారాబాద్‌లో ఖర్చుల భారం**

వికారాబాద్ పట్టణంలో కొన్ని వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చులను స్థిరాస్తి వ్యాపారులు భరిస్తున్నారన్న ప్రచారం జోరుగా వినిపిస్తోంది. ప్రచారం, సభలు, వాహనాలు, కార్యకర్తల నిర్వహణ వంటి అంశాలకు భారీగా ఖర్చు అవుతుండటంతో అభ్యర్థులు వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తోంది. దీని ద్వారా వ్యాపారులు భవిష్యత్తులో పురపాలిక నిర్ణయాల్లో తమ మాట చెల్లుబాటు అయ్యేలా చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**కొడంగల్, పరిగిల్లోనూ అదే దృశ్యం**

కొడంగల్, పరిగి పురపాలికల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. కొన్నిచోట్ల వ్యాపారులు స్వయంగా పోటీ చేస్తుండగా, మరికొన్నిచోట్ల అనుచరులను బరిలోకి దింపుతున్నారు. స్థానిక రాజకీయ నాయకులతో పొత్తులు పెట్టుకుని, గెలుపు కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈ పరిణామాలు పురపాలిక రాజకీయాలపై స్థిరాస్తి రంగం ఎంత ప్రభావం చూపుతోందో సూచిస్తున్నాయి.

**హైదరాబాద్‌తో బలమైన అనుసంధానం**

వికారాబాద్ జిల్లా పురపాలికలకు హైదరాబాద్‌తో ఉన్న అనుసంధానం స్థిరాస్తి వ్యాపారుల రాజకీయ ఆసక్తికి ప్రధాన కారణంగా మారింది. హైదరాబాద్ నుంచి 78 నుంచి 119 కిలోమీటర్ల దూరంలోనే ఈ పట్టణాలు ఉన్నాయి. రాజధాని పరిసరాల్లో ఎకరం భూమి ధర రూ.100 కోట్లకు పైగా పలుకుతుండగా, ఈ పురపాలికల సమీపంలోని భూములు రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు మాత్రమే ఉన్నాయి. ఈ ధరల తేడానే పెట్టుబడిదారులను ఇక్కడికి ఆకర్షిస్తోంది. హైదరాబాద్ వ్యాపారులు స్థానికులతో కలిసి భూములు కొనుగోలు చేసి, వెంచర్లు అభివృద్ధి చేసి భారీ లాభాలు పొందుతున్నారు.

**అనుచరుల గెలుపే లక్ష్యం**

కొందరు స్థిరాస్తి వ్యాపారులు నేరుగా ఎన్నికల్లో పోటీ చేయకుండా, వెనకుండి తంతు నడుపుతున్నారు. తమకు నమ్మకమైన అనుచరులను బరిలోకి దింపి, అవసరమైన ఆర్థిక వనరులను సమకూరుస్తున్నారు. అనుచరులు గెలిచిన తర్వాత కీలక సందర్భాల్లో ఛైర్మన్ అభ్యర్థికి మద్దతు ఇచ్చి, భవిష్యత్తులో పురపాలిక ద్వారా లాభాలు పొందాలన్నది వారి ఆలోచన.

**రాజకీయాలపై వ్యాపార ముద్ర**

మొత్తంగా చూస్తే, వికారాబాద్ జిల్లా పురపాలిక ఎన్నికల్లో స్థిరాస్తి వ్యాపారుల ప్రభావం ఈసారి మరింత పెరిగింది. రాజకీయాలు, వ్యాపారం ఒకదానితో ఒకటి ముడిపడుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా, భవిష్యత్తులో పురపాలికల పాలనపై స్థిరాస్తి రంగం ఎంత ప్రభావం చూపుతుందన్నది మాత్రం ఆసక్తికరంగా మారింది.

## రోడ్ మ్యాప్ రెడీ చేస్తున్న కవిత

హైదరాబాద్ : తెలంగాణలో మరో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కూతురు కవిత కొత్త రాజకీయ పార్టీ పెట్టబోతున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. శాసనమండలిలో ప్రసంగించిన కవిత..ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నా..శక్తిగా తిరిగి చట్టసభల్లో అడుగు పెడతానంటూ శపథం చేసి వెళ్లారు. అసెంబ్లీ ముందున్న గన్ పార్క్‌లో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి.. కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తానని ఆమె ప్రకటించారు.మరోవైపు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తన పార్టీ ద్వారానే పోటీ చేస్తామని కవిత చెబుతూ వస్తున్నారు. తాను పెట్టబోయే పార్టీలో యువతకు, మహిళలకు పెద్దపీట వేస్తానని కవిత ప్రకటించారు. రాజకీయ పార్టీ ఏర్పాటు ఆలస్యం అవుతుండటంతో..ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో కలిసి మున్సిపల్ ఎన్నికల బరిలోకి దిగుతున్నారు కవిత.బీఆర్‌ఎస్‌ను వీడిన తర్వాత తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమం పేరుతో జిల్లాల పర్యటన చేస్తున్నారమె. మాజీ సీఎం జయలలితను గుర్తు చేసేలా..ఏకంగా కట్టు, బొట్టు అంతా లుక్‌నే మార్చేసి..జిల్లాల టూర్ చేస్తున్నారు. అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్ టార్గెట్ చేస్తూ కవిత ముందుకెళ్తున్నారు.ఇక ఇప్పుడు సొంత రాజకీయ పార్టీపై కవిత కసరత్తును వేగవంతం చేశారు. మెజార్టీ నేతలు తెలంగాణ జాగృతి సంస్థను రాజకీయ పార్టీగా మార్చాలని అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. మరికొందరు కొత్తగా ఏర్పాటు చేయబోయే పార్టీలో టీఆర్‌ఎస్ వచ్చేలా చూడాలని కవితను కోరినట్టు సమాచారం. కేసీఆర్ స్థాపించిన టీఆర్‌ఎస్ బీఆర్‌ఎస్‌గా మారిన నేపథ్యంలో..పాత టీఆర్‌ఎస్‌ను కొత్త పార్టీలో ఉండేలా చూడాలని సూచించారట. అందరి అభిప్రాయాలు తీసుకున్న కవిత..మార్చిలోనే కొత్త రాజకీయపార్టీని ప్రకటించనున్నట్లు జాగృతి వర్గాల టాక్.ఇప్పటికే జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో మెజార్టీ జిల్లాలను చుట్టేసిన కవిత.. ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని భావిస్తున్నారట. ఈ క్రమంలోనే ఫిబ్రవరి నెలాఖరులో మంచిర్యాలలో పెద్దఎత్తున జనం బాట ముగింపు సభను నిర్వహించాలని కవిత నిర్ణయించారు.మంచిర్యాల సభలో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించాలా, లేదంటే హైదరాబాద్‌లోని అమరవీరుల స్థూపం దగ్గర ప్రకటించాలా అన్నదానిపై ఇంకా ఓ డెసిషన్‌కు రాలేదంటున్నారు.

# సంపాదకీయం

## సాంకేతిక రంగంలో చైనా దూకుడు

చైనా కమ్యూనిస్టు పార్టీ (సిపిసి) దృఢమైన దీక్షతో, చైనా ప్రపంచ ఫ్యాక్టరీగా మారింది. 'మేడ్ ఇన్ చైనా-2025"తో వందశాతం ఆటోమేషన్ (స్వయంచాలితం) దిశగా హై-ఎండ్ సాంకేతికతల్లో పాగా వేస్తోంది. "కృత్రిమ సూర్యుడి"ని సృష్టించి, పదికోట్ల డిగ్రీల వేడిని, 17.76 నిమిషాల పాటు చైనా నిర్వహించింది. చైనా "కృత్రిమ సూర్యున్ని", అడ్వాన్స్ న్యూక్లియర్ ఫ్యూజన్ రీసెర్చ్ ప్రాజెక్ట్ లేదా "ఎక్స్పెరి మెంటల్ అడ్వాన్స్ సూపర్ కండక్టింగ్ టోకామాక్ (ఇ.ఏ.ఎస్.టి), హెచ్.ఎల్-2.ఎం. టోకామాక్ అంటారు. అత్యంత సంక్లిష్టమైన శాస్త్ర, సాంకేతిక ప్రక్రియ ద్వారా కృత్రిమ సూర్యుడిని భూమిపై సృష్టించింది. స్వచ్ఛమైన అనంతమైన విద్యుత్తు తయారీ ఈ ప్రాజెక్టు ఉద్దేశం. ఈ ప్రాజెక్టును హెఫీ ప్రావిన్స్‌లో నెలకొల్పారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాస్మా ఫిజిక్స్ చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ నిర్వహించింది. 2021లో 120 మిలియన్ డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో 101 సెకండ్ల పాటు అత్యాధునిక శాస్త్ర సాంకేతిక ప్రక్రియలు నిర్వహించారు. అలాగే 160 మిలియన్ డిగ్రీ సెల్సియస్, 20 సెకండ్ల పాటు చైనా నిర్వహించింది. ఇంటర్నేషనల్ థర్మోన్యూక్లియర్ ఎక్స్పెరిమెంటల్ రియాక్టర్ (ఐ.టి.ఇ.ఆర్) సహాయంతో ప్లాస్మా ప్రవర్తనను నిశితంగా పరిశీలించడమే దీని లక్ష్యం. హైడ్రోజన్, డుటీరియం ఐసో టోపులను దీనిలో ఇందనంగా వాడుతారు. 1) సుస్థిరమైన ప్లాస్మా, నెట్ ఎనర్జీ, అవసరమైన దానికంటే శక్తి అత్యధికంగా ఉత్పత్తి జరుగుతుంది. 2)అత్యధిక ఉష్ణోగ్రత, రేడియేషన్‌లను నిర్వహిస్తుంది. ఐటిఇఆర్ సహకారంతో అంతర్జాతీయ ఫ్యూజన్ ప్రాజెక్టు ఫ్రాన్స్‌లో కొనసాగుతోంది. దీనికి 30 దేశాలతో పాటు చైనా కీలకమైన భాగస్వామిగా ఉంది. ఈ ప్రక్రియ ద్వారా అనంతమైన స్వచ్ఛమైన విద్యుత్తును ఉత్పత్తి చేయడం. భూమండలాన్ని డీకార్బనైజ్ చేయడం లక్ష్యం. ఫ్యూజన్ విద్యుత్తు ఏ రకమైన గ్రీన్‌హౌస్ గ్యాసెస్‌ను, రేడియో యాక్టివ్ వేస్ట్‌ను ఉత్పత్తి చేయవు. ప్రపంచ మానవాళికి అవసరమైనంత స్వచ్ఛమైన విద్యుత్తు అందిస్తుంది. సంపూర్ణ స్వచ్ఛ మైన ఇంధన భద్రతను ఇస్తుంది. శిలాజ ఇంధనానికి బదులు అనంతమైన శక్తి ఈ కృత్రిమ సూర్యుడిలో లభిస్తుంది. ప్లాస్మా స్థిరత్వం, అత్యధిక ఉష్ణోగ్రతల వద్ద సాంకేతిక పరికరాల మన్నిక, అత్యధిక ఖర్చు, అంతర్జాతీయ భాగస్వామ్యమనేవి అతిపెద్ద సవాళ్లు. హైడ్రోజన్ ఐసోటోప్‌లు అయిన డ్యూటీరియం(డి)- ట్రీటియం(టి)లను సంలీనం చేయడం ద్వారా కృత్రిమ సూర్యుడిని భూమిపై సృష్టించారు. అనంతమైన, స్వచ్ఛమైన శక్తి వెలువడుతుంది. సూర్యుడు, నక్షత్రాలలో నిరంతరం జరిగే ప్రక్రియ ఇదే. ఇక్కడ హైడ్రోజన్ అణువులు కలిసి హీలియంగా మారుతాయి. రెండు అణువుల సంలీన క్రమంలో అనంతమైన శక్తి విడుదల అవుతుంది. ఈ కృత్రిమ సూర్యుడి ప్రయోగం అణు సంలీనాన్ని మానవాళి ఆచరణీయ శక్తి వనరుగా మార్చే దిశలో ఒక ముందడుగు. సుస్థిరమైన ప్లాస్మాను సాధించడం చాలా కీలకమని ఈఎఎస్‌టి డైరెక్టర్ సాంగ్ ఉంటావో పేర్కొన్నారు. విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ఫ్యూజన్ పరికరాలు వేల సెకండ్ల పాటు పదికోట్ల డిగ్రీల వేడిలో స్థిరంగా పనిచేయాలి. అయితే అటువంటి తీవ్రమైన పరిస్థితులను తట్టుకోగల రియాక్టర్‌ను సృష్టించడం అనే పెద్ద సవాళ్లను చైనా శాస్త్రవేత్తలు చేదించారు. అనంతమైన ప్రకృతికి హానిలేని విద్యుత్తును అందించే విధంగా, "కృత్రిమ సూర్యుడు ప్రక్రియను ఒక భారీ ఫ్యాక్టరీగా"చైనా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేపట్టింది. ఇది మానవాళి శాస్త్ర, సాంకేతిక చరిత్రలో అత్యంత అద్వితీయ ఘట్టం. శీతోష్ణస్థితి విధ్వంసం సాగుతుంటే, దీనికి పూర్తి భిన్నంగా భారత్‌లో మోడీ బొగ్గుబ్లాకులు ఆదానీ, బడా పెట్టుబడిదారులకు అప్పగిస్తోంది. చైనా అభివృద్ధి చేసిన కృత్రిమ మేధస్సు (ఎఐ) ఉత్పత్తి అయిన డీప్ సీక్ యాప్, అమెరికాలోని ఆపిల్ యాప్ స్టోర్‌లో ఉచిత డౌన్లోడ్‌లలో, అమెరికన్ కంపెనీ ఓపెన్ ఎఐ యొక్క చాట్ జిపిటిని అధిగమించింది. ఫలితంగా అనేక అమెరికా ఎఐ టెక్నాలజీ స్టాక్ లు కుప్పకూలిపోయాయి. ప్రపంచ ఎఐ రేసులో డీప్‌సీక్‌ను, అమెరికా పరిశ్రమలకు "ఒక మేలుకొలుపు(హెచ్చరిక)గా"అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వర్ణించారు. డీప్‌సీక్ అమెరికాలో ఎందుకంత ఆందోళనను సృష్టించింది. స్టాక్ మార్కెట్‌లో భయాందోళనలను రేకెత్తించింది. డీప్‌సీక్ అత్యుత్తమ పనితీరుతో ఎఐ పరిశ్రమ ప్రవేశ అడ్డంకులను తగ్గిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రోగ్రామర్లు ఆ వ్యవస్థను ఉపయోగించడానికి, మెరుగుపరచడానికి అనుమతించే పూర్తి ఉచిత ఓపెన్ సోర్సు. మైక్రోసాఫ్ట్ చాట్ జిపిటి, గూగుల్ జెమిని లాంటి ఎఐ మోడళ్లతో పోలిస్తే, డీప్‌సీక్ ఖర్చు చాలా తక్కువ. మైక్రోసాఫ్ట్ చాట్ జిపిటి ఎఐ ఖర్చు 41 మిలియన్ డాలర్ల నుండి 78 మిలియన్ డాలర్లనీ, గూగుల్ జెమిని ఎఐ 191 మిలియన్ డాలర్లు. ఓపెన్ ఎఐ(సాఫ్ట్ బ్యాంక్)పెట్టుబడులు 40 బిలియన్(బి)డాలర్లు. ఓపెన్ ఎఐ ఆర్అండ్‌డి మౌలిక సదుపాయాలకు 115 బి. డాలర్లు (2029 వరకు). గూగుల్ జెమిని ఎఐ మౌలిక సదుపాయాలు 75 బిలియన్ డాలర్లు. చైనా డీప్‌సీక్ ఆర్1 ఎఐ శిక్షణ ఖర్చు కేవలం 2,94,000 డాలర్లు మాత్రమే. చాలా తక్కువని ప్రపంచం ఆశ్చర్యపోయింది. కొన్ని అంచనాలు డీప్‌సీక్ వి3 ఎఐ శిక్షణ ఖర్చు కేవలం 5.5 మిలియన్ డాలర్లనీ నాచురల్ జర్నల్ ప్రకటించింది. ఎఐ రంగంలో చైనాను తన ప్రాథమిక పోటీదారుగా అమెరికా గుర్తించింది. ఎఐ రంగంలో అమెరికా స్థానాన్ని బలోపేతం చేయడానికి గత జో బైడెన్ కానీ నేటి డోనాల్డ్ ట్రంప్ భారీ ఎత్తున అనేక సహాయాలను ప్రకటించారు. 2025 జనవరి 21న ట్రంప్ అమెరికా సాంకేతిక భవిష్యత్తును భద్రతకు 500 బిలియన్ డాలర్ల స్టార్ గేట్ ఎఐ మౌలిక సదుపాయాల కల్పనకు మద్దతు ప్రకటించాడు. అమెరికా సాంకేతిక స్టాక్ కంపెనీలు కుప్పకూలుతుంటే. డీప్ సీక్ సైబర్ దాడులను ఎదుర్కొంది. ఈ నాల్గవ (స్మార్ట్ టెక్నాలజీ) పారిశ్రామిక విప్లవం మానవ సమాజం విభిన్న అవసరాలను లాభాపేక్ష లేకుండా అత్యంత ప్రజా స్వామ్యయుతంగా తీర్చడానికి రూపొందించబడిన సాంకేతిక పురోగతి విప్లవాత్మక రూపమే చైనా డిప్‌సీక్. వైవిధ్యంతో కూడిన మిశ్రమ నమూనాలను ఉపయోగించడం డీప్ సీక్ ప్రత్యేకత. ఇది పని తీరు, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి బహుళ నిపుణుల, దేశాల నమూనాలు, ఆయా వైవిధ్యాలను కలిగి ఉండాలనె ఆలోచనను ప్రభావితం చేసే అత్యాధునిక యంత్ర అభ్యాస నిర్మాణం. డీప్‌సీక్ ప్రధాన ప్రయోజనం, వినియోగదారులకు ఖర్చులను తగ్గించే సామర్థ్యంలో ఉంది. అమెరికా ఎఐ కంపెనీల ఆధిపత్యానికి భిన్నంగా, డీప్‌సీక్ ఎఐ సాంకేతికతలో ప్రజాస్వామిక విలువలను పరిరక్షిస్తుంది. ఆంగ్లభాష అధిపత్యానికి భిన్నంగా ప్రపంచ ప్రజల అన్ని భాషలలో సమాచారాన్ని క్షణాల్లో అందిస్తుంది. ఆ దేశ ప్రజల భాష హక్కులను డీప్‌సీక్ గౌరవిస్తుంది. భాషాధిపత్యాన్ని బద్దలు కొడుతుంది. డీప్‌సీక్ అమెరికా బడా సాంకేతిక కంపెనీల స్టాక్‌ల్లో సునామీని రేకెత్తించింది. ఎఐ విప్లవంలో నిజమైన ఓపెన్ సోర్స్ లీడర్‌గా నిలిచింది. తన పోటీదారుల కంటే అత్యంత మెరుగైన ఫలితాలతో వినియోగిస్తున్న ప్రజల ముందు నిలిచింది. తక్కువ ఖర్చుతో అద్భుతమైన వేగం, సామర్థ్యం, పనితీరును ప్రదర్శించింది. డీప్ సీక్ అనే కొత్త కంపెనీనీ చైనాలో 140 మంది యువ ప్రతిష్టాత్మక అగ్రసేని ప్రతిభావంతులు సృష్టించారు. వీరిలో ప్రధాన సభ్యులు చైనాలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల నుండి పట్టభద్రులయ్యారు. కృత్రిమ మేధా ఎఐ ప్రపంచ మానవాళికి సేవ చేయడం తప్ప, దోపిడీ చేయడం కాదని చైనా యువకులు బడా కంపెనీలకు భారీ గుణపాఠం చెప్పారు. ఎఐని ఆయుధంగా చేసుకుని ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించడం సరికాదని హెచ్చరించారు. క్లోజ్ ఎండ్ డెవలప్మెంట్ ఎఐ ఇతరులకు నిషేధితం. ఓపెన్ సోర్స్ డెవలప్మెంట్ అందరి ప్రయోజనాల కొరకని నిరూపించారు. ఓపెన్ సోర్స్ ఎఐ, వ్యక్తులు, కంపెనీలు, సంస్థలు, దేశాలు, సంస్కృతులు, నాగరికతల మధ్య ఉన్న "ఎఐ విభజనను", వివక్షను తగ్గించడానికి, తొలగించడానికి ఉత్తమ మార్గం. ప్రపంచ ప్రజలందరినీ ఐక్యంగా సంధానం చేసే రహదారి. అధిక ఖర్చులతో కాకుండా అతి తక్కువ ఖర్చుతో ఎఐని మరింత సరసమైనదిగా డీప్‌సీక్ చేసింది. అత్యాధునిక చిప్‌లపై అమెరికా విధించిన కఠిన ఆంక్షలు, నిషేధాలను (అత్యాధునిక ఎన్వీడియా చిప్‌లు)ఎదిరించి అనేక సవాళ్ల మధ్య డీప్ సీక్ ఎఐ అద్భుతాన్ని సృష్టించడం మామూలు విషయం కాదు. లాభమే లక్ష్యం అయిన సమకాలీన ప్రపంచానికి విరుద్ధమైనది. ఎఐని బడా కంపెనీలకు వదిలేస్తే మానవాళి భవిష్యత్తును నాశనం చేస్తాయి. డీప్‌సీక్ అమెరికా బడా కంపెనీల ట్రిలియన్ డాలర్ల స్టాక్‌లను కుప్పకూల్చింది.

# స్మగ్లింగ్ నిరోధంలో తీరరక్షణ దళం పాత్ర కీలకం

1977 ఫిబ్రవరి 1వ తేదీ భారత తీర రక్షణదళం ఉనికిలోకి వచ్చిన దినం. భారత తీర రక్షణ దళం.. నావికాదళం, మత్స్య శాఖ, రెవెన్యూ శాఖ (కస్టమ్స్), కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాల సహకారంతో పని చేస్తుంది. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవటం కారణంగా కస్టమ్స్ శాఖ వారికి... తీర గస్తీకి నౌక దళం అవసరం ఏర్పడింది. స్మగ్లింగ్ నిరోధక ప్రయత్నంలో పెట్రోలింగ్ సహాయం కోసం భారత కస్టమ్స్ విభాగం తరచూ భారత నావికాదళాన్ని పిలిపించేది. క్రమంగా భారతీయ ప్రభుత్వం నౌక, వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. భారత తీర రక్షణ దళ స్థాపన కోసం భారత నావికాదళం మొదట దేశానికి సైనిక రహిత సముద్ర సేవలను అందించడానికి ప్రతిపాదిం చింది. సమస్యను అధ్యయనం చేయడానికి భారత నావికా దళం, భారత వైమానిక దళం భాగస్వామ్యంతో నాగ్‌చౌధురి కమిటీని ఏర్పాటు చేశారు. ఆగష్టు 1971 లో, భారతదేశం లోని విస్తారమైన తీర ప్రాంతంలో పెట్రోలింగ్ చేయవలసిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి ఆఫ్‌షోర్ ఫిషింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమైన ఓడలను అడ్డగించడానికి సమర్థవంతమైన, సుసంపన్నమైన రక్షణ శక్తిని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది సంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1973 నాటికి, భారతదేశం పరికరాలను సంపాదించడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం నిబంధనల ప్రకారం, స్మగ్లింగ్ నిరోధక మరియు చట్ట అమలు పనుల కోసం భారత నావికా దళానికి చెందిన సిబ్బందిని నియమించడం ప్రారంభించింది. అప్పటి నావికాదళ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సౌరేంద్ర నాథ్ కోహ్లీ రక్షణ కార్యదర్శికి ఒక సిఫారసు చేసారు. రక్షణ విధులను చేపట్టడానికి ప్రత్యేక సముద్ర సేవ ఆవశ్యకతను, దాని స్థాపనలో నేవీ సహాయాన్ని అందించాల్సిన అవసరాన్ని వివరించారు. అడ్మిరల్ కోహ్లీ సిఫారసుపై, రక్షణ కార్యదర్శి 1974 ఆగస్టు 31 న కేబినెట్ కార్యదర్శికి నోట్ సమర్పించారు. పర్యవసానంగా, 1974 సెప్టెంబరులో, భారత మంత్రివర్గం ఖుస్రో ఫరాముర్జ్ రుస్తాంజీ అధ్యక్షతన రుస్తాంజీ కమిటీని ఏర్పాటు చేసింది. నేవీ, వైమానిక దళం, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో భద్రత మరియు చట్ట అమలులో అంతరాలను పరిశీలించడానికి భారత నావికాదళం, కేంద్ర మరియు రాష్ట్ర పోలీసు దళాలు, బొంబాయి హై నుండి చమురు ఆవిష్కరణ సముద్ర చట్ట



అమలు మరియు రక్షణ సేవ యొక్క అవసరాన్ని మరింత నొక్కి చెప్పింది. ఈ కమిటీ 31 జూలై 1975 న రక్షణ మంత్రిత్వ శాఖలో ఇండియన్ కోస్ట్ గార్డ్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. కేబినెట్ కార్యదర్శి ఈ సేవను హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద ఉంచాలని సిఫారసు చేశారు. అప్పుడు ప్రధాని ఇందిరా గాంధీ కేబినెట్ కార్యదర్శిని తప్పుపట్టి, ఈ సేవను రక్షణ మంత్రిత్వ శాఖ క్రింద ఉంచడానికి రుస్తాంజీ కమిటీ అసలు సిఫార్సును అంగీకరించాలని నిర్ణయించు కున్నారు. 1 ఫిబ్రవరి 1977 న తాత్కాలిక ఇండియన్ కోస్ట్ గార్డ్ అమలు లోనికి వచ్చింది. ఇందులో రెండు చిన్న కొర్వెట్టలు మరియు ఐదు పెట్రోల్ బోట్లు నేవీ నుండి బదిలీ చేయబడ్డాయి. కోస్ట్ గార్డ్ చట్టంలో రక్షణ దళం విధులు అధికారికంగా నిర్వచించ బడ్డాయి, దీనిని భారత పార్లమెంట్ 18 ఆగస్టు 1978 న ఆమోదించింది. తద్వారా వెంటనే అమలులోకి వచ్చింది. భారత నావికా దళానికి చెందిన వైస్ అడ్మిరల్ వి.ఎ.కామత్‌ను వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సేవ ప్రారంభోత్సవంలో ప్రధాని మొరార్జీ దేశాయ్ గార్డ్ ఆఫ్ ఆనర్ ను పరిశీలించారు. వైస్ అడ్మిరల్ కామత్ 1984 నాటికి ఐసిజిని శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చేయటానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించాడు, కాని ఆర్థిక వనరుల సంక్షోభం కారణంగా ఈ ప్రణాళిక పూర్తి లక్ష్యం నెరవేరలేదు. ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారికంగా 18 ఆగస్టు 1978 న భారత పార్లమెంట్ యొక్క కోస్ట్ గార్డ్ చట్టం, 1978 చేత స్థాపించ బడింది. ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసిజి) ఒక ప్రత్యేక సముద్ర నేవీ చట్టం కలిగి ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ. రక్షణ మంత్రిత్వ శాఖ క్రింద పనిచేస్తుంది. ఇది భారతదేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షిస్తుంది, సముద్ర చట్టాన్ని అమలు చేస్తుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐ.సి.జి) ప్రపంచం లోని ఇతర కోస్ట్‌గార్డ్‌తో కలిసి సమన్వయంతో పని చేస్తుంది. మే 2005లో, పాకిస్తాన్ మారిటైమ్ సెక్యూరిటీ ఏజెన్సీ (పిఎంఎస్ఎ) తో సంబంధాలు ఏర్పరచు కోవడానికి ఐసిజి అంగీకరించింది. 2006 లో, ఇండియన్ కోస్ట్ గార్డ్ తన జపనీస్, కొరియన్ సహచరులతో కలిసి కార్యకలాపాలు నిర్వహించింది. 2008 ముంబై దాడుల తరువాత, భారత ప్రభుత్వం ఐసిజి ఫోర్స్, ఆస్తులు, మౌలిక సదుపాయాలను విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ డైరెక్టర్ జనరల్ కోస్టల్ కమాండ్ తీర భద్రతకు సంబంధించిన అన్ని విషయాలలో కేంద్ర, రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయానికి బాధ్యత వహిస్తారు. కృత్రిమ ద్వీపాల రక్షణ, సముద్రంలో మత్స్యకారులు, నావికులకు రక్షణ, సహాయం, కాలుష్య నియంత్రణతో సహా సముద్ర పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ, తీరం గురించి శాస్త్రీయ సమాచార సేకరణ, స్మగ్లింగ్ నిరోధక చర్యలలో కస్టమ్స్ శాఖ, ఇతర అధికారులకు సహాయం, రక్షణ, ప్రాదేశిక మరియు అంతర్జాతీయ జలాల్లో చట్ట అమలు, తదితర కార్యమాలను నిర్వహిస్తుంది.

# ఆసియా తొలి మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా

కల్పనాచావ్లా.. భారతదేశ గర్వించదగ్గ వ్యోమగామి. ప్రపంచ వ్యాప్తం గాఎందరికో స్ఫూర్తిగా నిలిచిన మహిళ. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ, అంతేకాక ఇండో -అమెరికన్ మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా. పట్టుదల, కృషి, అంకితభావం ఉంటే సాధించ లేనిది ఏదీ ఉండదని ఆమె నిరూపిం చారు. ఎందరో యువతులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. కల్పనా చావ్లా, భారత దేశం లో హర్యానా లోని కర్నాల్ అనే ఊరులో సంప్రదాయ శాఖాహార ఒక పంజాబీ కుటుంబం లో మార్చి17, 1962 లో పుట్టారు. తండ్రి బనారసీ లాల్ చావ్లా. సోదరుడు సంజయ్ చావ్లా కమర్షియల్ పైలట్ కావాలని కలలు కనేవాడు. తన గదిలో విమా నాల బొమ్మలుంచేవాడు. అవి కల్ప నలో స్ఫూర్తిని రగిలించాయి. కల్ప నా చావ్లా ముందుగా, కర్నాల్ లో ఉన్న టాగోర్ పబ్లిక్ స్కూల్లో చదువుకున్నారు. పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన కల్పనా చావ్లా ఎంఎస్ కోసం 1982లో అమెరికాకు వలస వెళ్లారు. 1982 లో ఈమె అమెరికా వెళ్లి అక్కడ "ఏరోస్పేస్ ఇంజనీరింగ్"లో మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని, అర్లింగ్టన్‌లో ఉన్న టెక్సాస్ విశ్వ విద్యాలయం నుంచి 1984 లో పొందారు. 1986లో, చావ్లా రెండవ మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో పిహెచ్డి ని బౌల్డెర్‌లో ఉన్న కోలోరాడో విశ్వ విద్యాలయం నుంచి పొందారు. ఆమె 1983 లో విమానయాన శిక్షకుడు మరియు విమాన చోదక శాస్త్ర రచయిత ఐన జీన్-పియర్ హారిసన్ ను వివాహం చేసుకున్నారు. భారత దేశంలో మొట్టమొదటి విమానాన్ని నడిపిన జె.ఆర్.డి. టాటా యే తనకు స్ఫూర్తి, అందుకనే ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్ ను కెరీర్ గా తీసుకున్నానని చెపుతుండేవారు. లింగ వివక్షతను అధిగమించి తల్లి సహకారంతో ఆమె తన కలలను సాకారం చేసుకున్నారు. కల్పన అంటే ఆలోచన లేదా ఊహా. చిన్న నాటి నుంచే ఆకాశంలో విహరిం చాలనే కోరికతో కల్పన తన పేరును సార్థకం చేసుకున్నారు. టెక్సాస్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తయిన తర్వాత, 1988లో కొలరాడో యూనివర్సిటీ నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో పీహెచ్ పట్టాను స్వీకరించారు. 1988లో అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకు చెందిన ఏమ్స్ రిసెర్చ్ సెంటర్లో ఉద్యోగంలో చేరారు. ఏడాది నాసా పరిశోధన కేంద్రంలో చేరిన కల్పన పవర్ లిఫ్ట్ కాంప్యూటే షనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ విభాగంలో వైస్-ప్రెసిడెంట్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత నాసాకు వైస్-ప్రెసిడెంట్‌గా సేవలు అందించారు. 1991లో ఆమెకు అమెరికా పౌరసత్వం లభించింది. తొలిసారిగా 1997లో కొలంబియా నౌక ద్వారా అంతరిక్ష యానం చేసిన కల్పనా చావ్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలో 376 గంటలు గడిపి భూమిచుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మైళ్లు తిరిగారు. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మహిళగానే కాదు, తొలి ఆసియా మహిళగానూ కల్పన




రికార్డులకెక్కారు. తన మొదటి స్పేస్ మిషన్‌లో భాగంగా కొలంబి యా ఎస్టీఎస్-87 అంతరిక్ష నౌకలో ప్రయాణించే టప్పుడు ఆమెఅప్పటి భారత ప్రధాని ఐకే గుజ్రాల్‌తో మాట్లాడారు. ఆ సమయంలో అంతరిక్షం నుంచి తీసిన హిమాల యాల ఫోటోలను గుజ్రాల్‌కు చూపించారు. 2003 జనవరిలో రెండోసారి అంతరిక్షంలోకి వెళ్లి 16 రోజులు గడిపి 80 ప్రయోగాలను విజయ వంతంగా నిర్వహించారు. భారత మూలాలు ఉన్న కల్పన 40 ఏళ్ల వయసులో, 2003లో చని పోయారు. 2003 ఫిబ్రవరి 1 న అంతరిక్షం నుంచి తిరిగివస్తూ ఆమె ప్రయాణిస్తున్న అంతరిక్ష నౌక భూమి వాతావరణం లోకి ప్రవేశిస్తు న్నప్పుడు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో కల్పనతో పాటు ఆమె తో కలిసి ప్రయాణిస్తున్న మరో ఆరుగురు సిబ్బంది కూడా మరణిం చారు. కొలంబియా అంతరిక్ష నౌక షెడ్యూల్ ల్యాండింగ్‌కు 16 నిమిషాల ముందు అమెరికాలోని టెక్సాస్ ప్రాంతంలో కూలిపోయింది. ఆమె గౌరవార్థం తమిళనాడు ప్రభుత్వం కల్పనా చావ్లా పురస్కారాన్ని 2003 నుంచి ఏటా ప్రకటిస్తోం ది. దీన్ని వివిధ రంగాల్లో 15 మంది శక్తివంతమైన మహిళకు అంద జేస్తుంది. కల్పన గౌరవార్థం దేశం లోని ఎన్నో విద్యాసంస్థలకు, అవార్డులకు ఆమె పేరు పెట్టారు. యువ మహిళా శాస్త్రవేత్తలను ప్రోత్సహించేందుకు కర్ణాటక ప్రభు త్వం 2004లో కల్పనా చావ్లా అవార్డును ఏర్పాటు చేసింది. భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం 2003లో ప్రయోగించిన మెట్ శాట్‌కు కల్పనా చావ్లా పేరు పెట్టారు. తండ్రి బనారసీలాల్ చావ్లా సాధారణ వ్యాపారి. కల్పనపై ఆయన ప్రభావం ఎక్కువ. పేదరికం నుంచే ఆయన పైకెదిగీ, పట్టుదల, అందుకు తగిన కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన వ్యక్తి ఆయన. చిన్నగా టైర్ల వ్యాపారాన్ని ప్రారంభించిన ఆయన తొలుత ఎన్నో కష్టనష్టాలకు గురయ్యారు. అయినా దాన్ని వదలకుండా అనుకున్నది సాధించేందుకు ముందుకు సాగిపోయారు. అప్పటి వరకూ టైర్ల తయారీకి విదేశీ యంత్రాన్ని ఉపయోగించేవారు. ఆ క్రమంలో ఆయన దేశీయంగానే ఆ యంత్రా న్ని రూపొందించారు. బనారసీలాల్ శ్రమ ఫలించింది. రాష్ట్రపతి నుంచీ అభినందనలు అందుకున్నారు. తర్వాత డబ్బుకోసం బనారసీ కుటుంబం ఇబ్బంది పడింది లేదు. ఆడపిల్లే అయినా జీవితంలో ఏదో సాధించాలన్న తపన కల్పనలో పాదుకోవడానికి తండ్రేకారణం. "పరిస్థితులు ఎలాగున్నా... కన్న కలల్ని నిజం చేసుకోవడమే అంతిమ లక్ష్యం అన్న మాటలు నా తండ్రి జీవితంలో నిజమయ్యాయి. ఫలితంగా అవే నాలోనూ జీర్ణించుకు పోయాయి. అందుకు నాన్నే కారణం." అంటూ తొలి అంతరిక్షయానం తర్వాత ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆలోచనలు ఏ విధంగా ప్రభావితమయిందీ కల్పన వివరించారు. ఏదో ఒకటి చేయండి, కానీ దాన్ని మీరు మనఃస్ఫూర్తిగా చేయాలను కోవాలి. ఎందుకంటె ఏదైనా పనిని కేవలం ఒక లక్ష్యం కోసం చేయడం కాక,... దానిలో లీనమై అనుభవిం చాలి" అని యువతులకు సందేశం ఇచ్చేవారు.

# అమ్మకు అక్షరమాల ద్వారా వయోజన విద్యాభివృద్ధి.

### జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్





**మంచిర్యాల,జనవరి 31(సూర్యరేఖ) :** ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా వయోజన విద్య అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ అన్నారు.జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి,గ్రామపంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి రామ్ రెడ్డి,లతో కలిసి ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ అక్షరాలు దిద్ది చదువు నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదని,15 నుండి 60సంవత్సరాల లోపు వారందరూ చదువుకోవాలని,అప్పుడే సమాజంలో గౌరవ స్థానం లభిస్తుందని అన్నారు.ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలకు నిరక్షరాస్యులు ప్రతి ఒక్కరు రావడమే కాకుండా చదువు నేర్చుకుని 100 రోజుల్లో అక్షరాస్యులుగా తయారు కావాల ని, అక్షర వికాసం పుస్తకంలోని16 చాప్టర్ లను1 00 రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. వయోజన విద్య నేర్చుకుంటున్న మహిళా సంఘ సభ్యులు అక్షరాస్యతతో కీలక జీవన నైపుణ్యాలు నేర్చుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం విజయ వంతం చేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుం దని తెలిపారు.కార్యక్రమంలో అక్షర కేంద్రం వాలంటీర్లు శిరీష,దాసరి శ్యామల,జె డి ఎం రామచందర్,ఎపిఎం వెంకటేష్,సిసిలు మోహన్, కృపవర్ణ, రాజమణి,విఓఎలు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ధన్వాడలో మెగా హెల్త్ క్యాంప్.

### సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు విజయవంతం..






**ధన్వాడ,జనవరి31(సూర్యరేఖ):** ఎయిడ్స్ నియంత్రణ సంస్థకు చెందిన సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం నారాయణపేట జిల్లా,ధన్వాడ మండల పరిధిలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిపి ,షుగర్,హెచ్ఐవి,సిఫిలిస్, హెపటైటిస్ బి మరియు సి,టీబి మరియు జనరల్ పరీక్షలు నిర్వహించి,నిపుణులైన డాక్టర్లచే మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.సత్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ...ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఆనందదాయకమని ఈ క్యాంప్ లో అన్ని రకాల పరీక్షలు చేయించుకొని ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు.అలాగే డా.అనూష,డా. ముని రహమాన్,డా.అనురాధ,కథలప్ప,లు మాటాడుతూ...గ్రామంలో ఉన్న ప్రజలందరూ ఈ హెల్త్ క్యాంపుకు వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని అందుకు తగినట్టుగా మందులు తీసుకోవాలని సూచించారు.గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించినందుకు సంపూర్ణ సురక్ష కేంద్రం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ క్యాంపును ఉద్దేశించి ఐసిటిసి కౌన్సిలర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ...హెచ్ఐవి,సిఫిలిస్ తదితర సుఖ వ్యాధుల పట్ల ప్రజలకు అప్రమంతంగా ఉండాలని కోరారు.సంపూర్ణ సురక్ష మేనేజర్ కార్తీక్ కుమార్ మాట్లాడుతూ...ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని,ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు పిహెచ్సి స్టాఫ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైక్రో బయాలజీ అనిత ఎన్ సిడి స్టాఫ్ నర్స్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ నరేష్,సత్యనారా యణరెడ్డి,చరణ్ఎస్ ఎస్ కేఓఆర్కృష్ణయ్య, శేఖర్,పద్మ ,ఆశా ఆశ వర్కర్,పంచాయతీ సిబ్బం ది,గ్రామ యువత ప్రజలు పెద్ద ఎత్తున విజయవంతం చేశారు.

## పబ్లిక్ పార్కులకు మహర్దశ.. త్వరలో అభివృద్ధి పనులు

### అధికారులు ప్రకటన






**రాజేంద్రనగర్,జనవరి31(సూర్యరేఖ):** అత్తాపూర్,హైదర్ గూడ డివిజన్,ల పరిధిలోని పబ్లిక్ పార్కుల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో కార్యాచరణ చేపడుతున్నట్టు జిహెచ్ఎంసి,మెట్రో వాటర్ బోర్డ్ అధికారులు ప్రకటించారు.జిహెచ్ఎంసి అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, మెట్రో వాటర్ బోర్డ్ రాజేంద్రనగర్ డిజిఎం ఖాజా జోహార్ అలీ,తమ సిబ్బందితో కలిసి చింతకుంట, పెద్దతాళ్లకుంట పార్కులలో శనివారం పర్యటించారు. చింతకుంట పార్క్ తో పాటు ఇతర పార్కులలో డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా నివారించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు జోహార్ అల్లి వెల్లడించారు.చింతకుంట,పెద్ద తాళ్లకుంటలో పారిశుధ్య పనులను వెంటనే చేపట్టి, కుంటలను మంచి నీరు నిలిచే కొలనుగా రూపొందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు.ఈ సందర్భంగా వాకర్సు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## కార్వాన్ యాదవ్ సంఘం నూతన సమత్సర క్యాలెడర్ ఆవిష్కరణ..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి31(సూర్యరేఖ) :** కార్వాన్,విశ్వేశ్వర్ నగర్ ప్రాంతంలోని శ్రీకృష్ణ భవన్ లో కార్వాన్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సంఘం నూతన సమత్సర క్యాలెడర్ ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సంఘం అధ్యక్షుడు బోడి అశోక్ కుమార్ యాదవ్,అతిధులుగా ప్రధాన కార్యదర్శులు అనుయాదవ్,సందేశ్ యాదవ్,సల హాదారులు ప్రేమ్ కుమార్ యాదవ్,రాజగోపాల్ యాదవ్, మురారి యాదవ్,బాబురావుయాదవ్ తదితరులు పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యాదవ కుల సోదరుల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు.యాదవ సంఘం చేపడుతున్న సామాజిక సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆయన సూచించారు.అలాగే కుల భాందవులకు,పాలక కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిపద్మజా కుమారి,ని ఘనంగా సత్కరించిన మహాత్మా జ్యోతిరావుపూలే యువ మంచ్




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి31(సూర్యరేఖ) :** పురానాపూల్ ప్రాంతంలోని స్వామి వివేకానందనగర్ లోని అఫ్జల్ గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిపద్మజా కుమారి పదవి విరమణ పొందారు.మహాత్మా జ్యోతి రావు పూలే యువ మంచ్ ఆధ్వరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిపద్మజా కుమారి,ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాత్మాజ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.ప్రభాకర్,అతిధులుగా మహా త్మాజ్యోతిరావు పూలే రాష్ట్ర అధ్యక్షులు కే.యం.గురు చరణ్,రాష్ట్ర యువజన అధ్యక్షుడు పుట్టపాక మహేందర్,బస్తీ అధ్యక్షులు సదానంద,జంగయ్య,లు పాల్గొని పదవి విరమణ పొందుతున్న లక్ష్మీపద్మజా కుమారి,ని శాలువాలతో సత్కరించి కన్నీటితో వీడ్కో లు పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ...పాఠశాల విద్యార్థులు అభ్యున్నతికోసం చేసిన కృషి అభినందనీయమన్నారు.

## ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరం..





### ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్,జనవరి31(సూర్యరేఖ) :** సీఎంఆర్ఎఫ్ పేద,మధ్యతరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు.ఉప్పల్ నియోజ కవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జంగయ్య రూ.60 వేలు,రోహిత రూ.60 వేలు,సంధ్య రూ.60 వేలు,ప్రవీణ్ కుమార్ రూ.60 వేలు,పైలా నాగరాజు రూ.57వేలు,గుమ్మడిల్లి మల్లేష్ రూ.60వేలు,గోల్కొండ జంగజంగయ్య రూ 31వేలు,వెంకటేష్ రూ.25వేల చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్,రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కప్పర సాయిగౌడ్,నెమలి అనిల్ కుమార్,ఆకిటి ఆగంరెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,రమణ,మదన్ గౌడ్,రాజేష్,కృష్ణారెడ్డి, గుమ్మడివెల్లి కిషోర్,జంగయ్య,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చిలో జరిగిన వేడుకల్లో పాల్గొని ప్రభుత్వం తరపున చెక్కును అందజేసిన

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి




**ఉప్పల్,జనవరి31(సూర్యరేఖ) :** హబ్సిగూడ డివిజన్ చర్చి అసోసియేషన్,పాస్టర్లు ఆధ్వర్యంలో హబ్సిగూడ సిఎస్ఐ చర్చిలో నూతన సంవత్సరం,క్రిస్మస్ పండుగ వేడుకలో హబ్సిగూడలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.1లక్ష అందించిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సిగూడ విధీ-8లో సిఎస్ఐ చర్చిలో జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా కంది శ్రవణ్ కుమార్ రెడ్డిని చర్చిపాస్టర్లు సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్, డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా),ఎస్ సిసెల్ సోలమన్ బాబు,హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్,డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న, డివిజన్ నాయకులు జావిద్,చర్చ,అసోసియేషన్ సభ్యులు, చర్చ్ ఫాథర్ జితేందర్,పాస్టర్ పన్నీర్, వినోద్ కుమార్, కుమార్,డివిజన్ కార్యదర్శి సుమన్ నాయక్, శివ,క్రిస్టియన్ మైనార్టీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి..

### కొండాపూర్ గురుకుల పాఠశాల ప్రేరణ తరగతుల్లో సైకాలజిస్ట్ సందేశం..




**ధన్వాడ,జనవరి31(సూర్యరేఖ):** విద్యార్థులు పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని,వాటిని సాధించేందుకు పట్టుదలతో శ్రమించాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ రాధాకృష్ణ పేర్కొన్నారు.ధన్వాడ మండలం ధన్వాడ మండలం కొండాపూర్ గిరిజన బాలుర గురుకులంలో శనివారం వార్షిక పరీక్షలకు హాజరు కాబోయే టెన్త్,ఇంటర్ విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణ విద్యార్థులకు పలు అంశాలపై సూచనలు,సలహాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ పోటీ యుగంలో విద్యార్థులు కష్టపడటం కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు.మంచి ఫలితాలను సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.విద్యార్థులు ఇప్పటి నుంచే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని,వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు.పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలనే దానిపై వివరించారు.ప్రతి విద్యార్థి పట్టుదలతో సాధన చేస్తే ఏదైనా సాధ్యమని పేర్కొన్నారు.ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు.సొంతంగా ఆలోచించడం,నిరంతర సాధన చేయడం విద్యార్థులు మరువరాదన్నారు.ప్రిన్సిపాల్ రాజారాం మాట్లాడుతూ.. .విద్యార్థులు ప్రేరణ తరగతులను సద్వినియోగం చేసుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,సాంబయ్య నాయక్,కోచర్ రామ్మోహన్ గౌడ్,తో అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదువితే అనుకున్నది సాధించడం కష్టం కాదు.

**డా.సుగుణ పదవీ విరమణ సభలో ఒరిస్సా ప్రభుత్వ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కమీషనర్,స్టాప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల డైరెక్టర్ జనరల్ పి.అన్వేషరెడ్డి**

**ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యాబోధనలు.. ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**డా.సుగుణ సేవలు అభినందనీయం.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి**

**ఉపాద్యాయులకు ఆదర్శనీయం జిహెచ్ఎం డా. సుగుణ,రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుశీంద్రరావు.**

**రాజేంద్రనగర్ గవర్నమెంట్ హైస్కూల్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ డా.సుగుణ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన అధికారులు,విద్యార్థులు**





**రాజేంద్రనగర్, :** ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న రంగంలో రాణించాలంటే పట్టుదలతో చదువితే అది ఏ మాత్రం కష్టం కాదని,ఎంతో సులభతరంగా మారుతుందని ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కమీషనర్ మరియుస్టాప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల డైరెక్టర్ జనరల్ పి.అన్వేషరెడ్డి,ఐఎఎస్ అన్నారు. అందుకోసం 9వ,10వ తరగతి నుంచే విద్యార్థులు దిశ నిర్దేశం చేసుకోవాలని సూచించారు.శనివారం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆపాఠశాల గెజిటెడ్ హెడ్ మాస్టర్ డాక్టర్ ఎం.సుగుణ ఆత్మీయ పదవీ విరమణ సభలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి,రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి.సుశీంద్రరావు,విద్యాభారతీ దక్షిణ దక్షిణ మధ్యక్షేత్రం సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి,హైకోర్ట్ న్యాయవాది,మాజీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యుగేందర్ రెడ్డి,లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్వేషరెడ్డి,ఐఎఎస్ మాట్లాడుతూ...తనకు జన్మనిచ్చిన తల్లి డా.సుగుణ కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. రాజేంద్రనగర్ హైస్కూల్లో చదువుకుంటున్న వెయ్యి మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులను ఆమె సొంత బిడ్డలా విద్యలో రాణించాలని నిరంతరం శ్రమించారని,36ఏళ్ల ఉద్యోగ సర్వీసులో పాఠశాలనే ఇల్లుగా,అక్కడ చదువుకోవడానికి వచ్చు విద్యార్థులే తన పిల్లలు భావించి ఆమె తన కర్తవ్యాన్ని నిర్వర్తించారని చెప్పడానికి సర్వీసులో ఇంకా మిగిలి ఉన్న 700 పై చిలుకులు సెల వులు దర్శనమన్నారు.విద్యార్థులు ఆం దోళన పడకుండా పాఠశాలలో బోధిం చే విద్యను ఇష్టంగా నేర్చుకుంటే ఉన్న త శిఖరాలను చేరుకోవడం పెద్ద సమస్య కాదని చెప్పారు.ప్రతి ఒక్కరూ తాము ఎంచుకున్న లక్ష్య సాధన కల నెరవేర్చుకోవాలని పిలుపునిచ్చా రు. ఉన్నత చదువు,క్రీడలు,నాట్యం, చిత్రలే ఖనం ఏదైనా సరే అంకుఠిత దీక్ష,ప ట్టుదలతో సాధన చేస్తే అసాధ్యం కూడా సుసాధ్యం అవుతుందని తెలిపారు.

**-ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యాబోధనలు..ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్...**ప్రభుత్వ పాఠశాలల్లో చదవుకుటున్న విద్యార్థులు ప్రైవేట్ కార్పొరేటర్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నారని రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ అన్నారు.పదవీ విరమణ చేస్తున్న గెజిటెడ్ హెడ్ మాస్టర్ డా.ఎం.సుగుణ,హైకోర్ట్ న్యాయవాది యుగేందర్ రెడ్డి దంపతులకు ఆయన శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇక్కడ రోజు 1000 మంది విద్యార్థుల నడుమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించిన డా.సుగుణ పదవీ విరమణ సహజమే అయినా పాఠశాలకు,ఆమెకు తీరని లోటే అన్నారు.ప్రతి రోజు ఉదయం 8గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాలలో గడిపే ఉపాద్యాయులు విద్యార్థులందరు తమ పిల్లలే అన్న భావనతో పని చేస్తారని గుర్తు చేశారు.

**-డా.సుగుణ సేవలు అభినందనీయం.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి**

రాజేంద్రనగర్ గవర్నమెంట్ హైస్కూల్ ను ఉత్తమ స్థానంలో నిలపడానికి ఆపాఠశాల హెడ్ మాస్టర్ గా డాక్టర్ సుగుణ చేసిన సేవలు అభినందనీయమని రంగారెడ్డి,మహబూబ్ నగర్,హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి కొనియాడారు. తాను



ఎమ్మెల్సీగా గెలిచాక మొట్టమొదట రాజేంద్రనగర్ పాఠశాలలో విద్యార్థులకు తన సొంత నిధులతో హెడ్ మాస్టర్ సుగుణ సమక్షంలో టెబుల్స్ సమకూర్చానని గుర్తు చేశారు.ఇకపై కూడా పాఠశాల ఉపాద్యాయులు కోరిన మేర ప్రభుత్వం తమకు నిధులు మంజూరు చేస్తే విద్యార్థుల సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు.

**ఉపాద్యాయులకు ఆదర్శనీయం హెచ్ఎం డా. సుగుణ.. రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి.సుశీంద్రరావు**

రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాద్యాయులకు రాజేంద్రనగర్ గవర్నమెంట్ హైస్కూల్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ డాక్టర్ పి.సుగుణ ఆదర్శనీయురాలని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి.సుశీంద్రరావు అన్నారు.పదవీ విరమణ సభలో పాల్గొన్న ఆయన డా.సుగుణ దంపతులను సన్మానించారు.ఈ సందర్భంగా డిఈవో పి. సుశీంద్రరావు మాట్లాడుతూ...తాను రాజేంద్రనగర్ పాఠశాలకు నాలుగు సార్లు ఆకస్మీక తనిఖీకి వచ్చానని,తాను వచ్చిన ప్రతిసారి హెడ్ మాస్టర్ గా తన కర్తవ్య విధి నిర్వాహణలో పాఠశాలలోనే డా. సుగుణ నిమగ్నమై ఉండడం ప్రత్యక్షంగా గమనించాని చెప్పారు.పలు మార్లు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఆమె అవార్డులు అందుకున్నారని, డా.సుగుణ పదవీ విరమణ పాఠశాలకు పెద్ద లోటు అని ఆయన అన్నారు. విద్యార్థుల పట్ల అపారమైన ప్రేమ చూపిన ఆమెకు తన సొంత పిల్లలు దేశంలో అత్యుత్తమ స్థానాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే అవకాశం ఆ భగవంతుడు కల్పించాడని తాను భావిస్తున్నట్లు డిఈఓ తెలిపారు. ఒక ప్రధానోపాద్యాయురాలు పదవీ విరమణ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరుకావడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు.అది ఆమె అంకితభావంగా చేసిన సేవలకు గుర్తింపు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె.శంకర్ రాథోడ్,రాష్ట్ర డిజిపి కార్యాలయానికి చెందిన ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జగదీశ్వర్,సర్పంచ్ ప్రతాప్ రెడ్డి,వెంగళసుధాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.గరిధర్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ హన్మంత్ రావు,రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం అద్యక్షుడు ఎ.క్రిష్ణ తోపాటు వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రవికుమార్ గుప్త,రాజేంద్రనగర్ హైస్కూల్ ఇంచార్జీ హెడ్ మాస్టర్ జయ శ్రీనివాస్,హెడ్ మాస్టర్లు ,ఉపాధ్యాయులు మధులత,పద్మ, నర్సింహాచారి, సుజాత,రోహిత్ రెడ్డి, బాబురావు,అనంతచారి, వెంకటయ్య,ఝాన్సీరాణి, నవనీత,వెంకటేశ్వర రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,బీజేపీ గోషామహాల్ జిల్లా అద్యక్షుడు వై.శ్రీధర్,ఆ పాఠశాల 1982-83ఎస్ సిబ్యాచ్ విద్యార్థులు వై. చిన్మయానందస్వామి,క్రిష్ణారావు,వై.వివేకానంద స్వామి, బీజేపీ నాయకులు బాబురావు,మంత్రి శేఖర్, సంజీవ,పెంటయ్య,సుబ్బారావు,కాంగ్రెస్ నాయకులు లలిత్, పలుగుచెరువు మహేష్,రగడంపల్లి శ్రావణ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ప్రతినిధులు జగన్మోహన్ రెడ్డి, శరవణ్ కుమార్,పి.సూర్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన సీఎం కప్ క్రీడలు..

**విజేతలకు బహుమతుల ప్రధానం.. ఎంపీడీవో రాజిరెడ్డి..**





**నిజాంపేట,జనవరి31(సూర్యరేఖ):** మండల కేంద్రంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడ పోటీలు శనివారం విజయవంతంగా ముగిసాయని ఎంపీడీవో రాజిరెడ్డి అన్నారు.ఈ క్రీడా పోటీల్లో కబడ్డీలో మొదటి స్థానం చల్మెడ, రెండవ స్థానం నిజాంపేట నిలిచింది.అలాగే వాలీ బాల్ లో నిజాంపేట మొదటి స్థాన ం,వెంకటాపూర్ కి రెండో స్థానం,కోకోలో నిజాంపేట మొదటి స్థానం,చల్మెడ రెండో స్థానంలో నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను వెలికి తీసేందుకే ఈ క్రీడా పోటీలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిం చిందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఈ మండల స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలు జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు.ఇదే స్పూర్తితో జిల్లా క్రీడల్లో మంచి క్రీడా ప్రదర్శన చేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి,ఎంఈఓ యాదగిరి,ఏపీఎం శ్రీనివాస్,మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,సర్పంచ్ లు నరేందర్,బాబు నాయక్, బొమ్మెన మల్లేశం,అంజమ్మ లక్ష్మా గౌడ్,ఉ పసర్పంచ్ లు బాబు,ఆకుల మహేందర్, కార్యదర్శులు నర్సింలు, హరీఫ్ హుస్సేన్,నాగ లక్ష్మి,యాదవ లక్ష్మి,రాము, ఉపాధ్యాయులు ఉమామహేశ్వర్,పిటిలు లింగం,శ్రీనివాస్,తది తరులు పాల్గొన్నారు

## యాప్ ద్వారానే రైతులకు యూరియా పంపిణీ..



**నిజాంపేట,జనవరి31(సూర్యరేఖ):** మండలంలో రైతులకు యూరియా ఆఫ్ ధర యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవ సాయ అధికారి సోమలింగారెడ్డి తెలిపారు.రైతులు యూరియా యాప్ పై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మండలానికి 1000 యూరియా బస్తాలు రాగా రైతులు యాప్ ద్వారా 450 బస్తాలను బుక్ చేసుకోవడం జరిగింది.డీలర్ షాపుల వద్దకు వచ్చి యూరియా బస్తాలను తీసుకెళ్తున్నారని,ఇలాగే రైతులు యాప్ ను సద్వినియం చేసుకోవాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత,రమ్య,మౌనిక, సొసైటీ సీఈఓ శోభారాణి,రైతులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు..



**నిజాంపేట,జనవరి31(సూర్యరేఖ):** మండల కేంద్రంలో గ్రామంలో శనివారం గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్ ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలన బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు 30మందితో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ సంతోషి,ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆమె కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతినెలా మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని,గ్రామాలలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బడి బయట పిల్లలను బడిలో చేర్పించేలా చూడాలన్నారు.అనంతరం చిన్నపిల్లల పరి రక్షణ నిర్మూలనకై గ్రామస్తులందరితో ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పరుశురాములు గౌడ్,గ్రామ కార్యదర్శి నర్సింలు,ఏఎన్ఎంలు అనురాధా,బాలమణి, అంగన్వాడీ టీచర్లు అరుణ,దుర్గేశ్వరి,రేణుక, మణెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణాత్మక సమీక్షా సమావేశం



**మందమర్రి,జనవరి31(సూర్యరేఖ) :** ఏరియాలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గం,భవిష్యత్తు వ్యూహాలు,లక్ష్యాలు, కార్యాచరణ రూపొందించడానికి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ నాయకులతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మునుపటి స్ట్రక్చర్ సమావేశంలో చర్చించిన అంశాలపై చర్చించారు.ప్రమాదాలు నివారించడానికి మందమర్రి నుండి కాసిపేట జంక్షన్ వరకు కొత్తగా వేసిన రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు, పలు సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ...గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ వారు విన్నవించిన సమస్యలను ఆయా విభాగాల అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివిఎల్.ప్రసాద్,ఎఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,మందమర్రి ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్, రామకృష్ణాపూర్ ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య,డి.జి.ఎం పర్సనల్ అశోక్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి,సీనియర్ పిఓ సందీప్,ఏఐటియుసి స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ అన్ని డిపార్ట్మెంట్ల హెచ్ఓడిలు,ఏఐటీయూసీ మెంబర్లు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**మంచిర్యాల,జనవరి31(సూర్యరేఖ) :** ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యఎన్నికల అధికారి మాట్లాడుతూ.. .భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకుగాను గ్రామ పాలన అధికారులు,ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన






రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని,బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈఆర్ఓలు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. 40 సంవత్సరాల లోపల ఉన్న మహిళల మ్యాపింగ్ ను వారి తల్లిదండ్రుల వివరాల ఆధారంగా చేయాలని,బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్నఫారం 6,7,8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని,బ్లర్డ్ ఫొటోస్,డబుల్ ఎంట్రీలపై దృష్టి సాధించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించడం జరుగుతుందని,బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల అధికారులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట..






## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..


## హైదరాబాద్ జాయింట్ కమీషనర్ శ్రీనివాస్

**రాజేంద్రనగర్,జనవరి31(సూర్యరేఖ):** విద్యార్థి దశ నుండే సైబర్ నేరాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని హైదరాబాద్ జాయింట్ కమీషనర్ శ్రీనివాస్ సూచించారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని సెమినార్ హాల్లో విశ్వవిద్యాలయం విద్యార్థులు, రాజేంద్రనగర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక అవగాహన సదస్సుకు రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్, రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్,లతో కలిసి ముఖ్యఅతిథిగాహాజరై విద్యార్థులను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలు రోజురోజుకు




పెరిగిపోతున్నాయన్నారు. అనుమానితులు కాల్ చేస్తే బ్యాంక్ వివరాలు, తదితర వాటిని తెలియజేయవద్దని అన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని,సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. వ్యక్తిగత సమాచారాన్ని లక్ష్యంగా చేసుకుని నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. వాటి కట్టడికి అప్రమత్తత ఒక్కటే మార్గమన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వైపు వెళ్తే జీవితాలు నాశనం అవుతాయన్నారు. ఫోన్ లలో ఓటీపీ,ఓఎల్ఎక్స్,పేటీయం,ఫోన్ పే,గూగుల్ పే,ఈ కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలు అరికట్టడంలో విద్యార్థులు,యువత ప్రధాన పాత్ర పోషించాలని,కుటుంబ సభ్యులు, స్నేహితులను చైతన్యపరచాలని సూచించారు. బ్యాంకు ఖాతాలకు సంబంధించిన వివరాలు ఎవరికీ చెప్పవద్దన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ గేమ్లకు దూరంగా ఉండాలని, అందులో పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకుని పలువురు ఆత్మహత్య చేసుకున్నారని వివరించారు. బ్యాంకు అధికారులమని,పోలీసులమని చెప్పి భయపెట్టే కాల్స్,ను పట్టించుకోవద్దని వివరించారు. లింక్లను క్లిక్చేసి ఖాతాలను ప్రమాదంలో పెట్టుకోవద్దని హెచ్చరించారు. అవగాహన సదస్సులో యూనివర్సిటీ అధికారులు,రాజేంద్రనగర్ సీఐ,ఎస్ఐలు,యూనివర్సిటీ విద్యార్థులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారాలమ్మను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి





**ఉప్పల్,జనవరి31(సూర్యరేఖ) :** తెలంగాణ రాష్ట్రంలో మహా కుంభమేళగా పేరొందిన మేడారం జాతరలో సమ్మక్క-సారక్కలను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి,గాయం శ్రీధర్ రెడ్డి,లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమ్మక్క-సారక్కలను దర్శించుకోవడం మహాభాగ్యమని కోరుకున్న వారికి కొంగు బంగారం అని అన్నారు. కోరిన కోర్కెలను అమ్మవారు నెరవేరుస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## శ్రీమల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవానికి కంఠారెడ్డికి ఆహ్వానం..



**నిజాంపేట,జనవరి31(సూర్యరేఖ):** మండల పరిధిలోని మండలంలోని కల్వకుంట గ్రామంలో యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీమల్లిఖార్జున జమదగ్ని-రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,కి శనివారం గ్రామ యాదవ సంఘం సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సబ్యులకు దేవాలయ అభివృద్ధికి రూ. 51వేలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో కల్వకుంట గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి,యాదవ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ అధికారుల బృందంతో కలెక్టర్ భేటీ..



**నారాయణపేట(ధన్వాడ),జనవరి31 (సూర్యరేఖ) :** మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ శిక్షణ కేంద్రం ,హైదరాబాద్ నుంచి వచ్చిన అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ భేటీ అయ్యారు. ఆ అధికారుల కోసం 8వ ఫౌండేషన్ కోర్సులో భాగంగా ఈ నెల నుంచి 31 వరకు విలేజ్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. వారం రోజుల పాటు అధికారులు 4బృందాలుగా ఏర్పడి జిల్లాలో ఎంపిక చేసిన నాగిరెడ్డి పల్లి(మద్దూరు),సింగారం(నారాయణ పేట మండలం)మరికల్, ఉట్కూర్, దామరగిద్ద మండల కేంద్రాలతో పాటు నారాయణపేట మున్సిపాలిటీలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సోషల్ ఎకనామిక్ అండ్ డెవలప్ మెంట్ స్కీమ్ సర్వే నిర్వహించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆ అధికారుల బృందంతో కలెక్టర్ భేటీ అయి,సర్వే ఎలా సాగిందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా బృందాల ముఖ్యులు తాము వారం రోజుల పాటు గ్రామాల్లో చేసిన సర్వే నివేదికను కలెక్టర్ కు అందజేశారు.

## చదువే బంగారు భవిష్యత్తు.. ప్రతి చిన్నారి చదువుకోవాలి

**బాలల హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం.**

**అవగాహన సదస్సులో ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి బాద్యులు..**





**నారాయణఖేడ్,జనవరి31(సూర్యరేఖ):** చదువే బంగారు భవిష్యత్తని ప్రతి చిన్నారి చదువుకోవాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. ఖైసర్,లు అన్నారు. శనివారం వీధి బాలల దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ టాలెంట్ స్కూల్లో విద్యార్థుల హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ...విద్య బాలల హక్కు అని,విద్యతోనే పిల్లల భవిష్యత్తు,వెలుగులు నిండుతాయని,చదువే సమాజాన్ని సరైన దిశలో నడిపించే శక్తి అని పేర్కొన్నారు. బాలలపై ఎలాంటి వివక్ష,బాల కార్మిక వ్యవస్థ ఉండకూడదని,పిల్లలకు విద్య, ఆరోగ్యం, భద్రత వంటి హక్కులు తప్పనిసరిగా కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గైనికాడి సురేష్ గౌడ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా సి.హెచ్.రామయ్య బాధ్యతలు..




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి21(సూర్యరేఖ) :** గుడిమల్కా పూర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ నూతన ఇన్స్పెక్టర్ గా సి.హెచ్.రామయ్య బాధ్యతలు స్వీకరించారు. బాధ్య తలు స్వీకరించిన సీఐని గుడిమ ల్కాపూర్ ఎస్ఐలు,సిబంది పుష్ప గుచ్చాలు అందించి స్వాగ తం పలికారు. రాజకీయ నాయకులూ శాలు వాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రామ య్య మాట్లాడుతూ...సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని,రాజకీయ నాయ కులు,ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు పార్టీలకు అతీతంగా స్నేహభావంతో మెలగాలని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుం టామని, అక్రమాలకు పాల్పడితె ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామని,శాంతి భద్రతలు కాపాడటం, మట్కా, గుట్కా,పేకాట తదితర విషయాలకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి..





## ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్,జనవరి31(సూర్యరేఖ):** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతుంది.శనివారం ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని బండ మాదారం,శ్రీరంగ వరం,నూతనకల్ వార్డులలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి భారీ రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలో మేడ్చల్ మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులను తన



సొంత నిధులతో వేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ఏ గ్రామానికి వచ్చిన పాపన పోలేదని మండిపడ్డారు.కనీసం ప్రజలకు మంచి నీళ్లను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఇంకా మనం చాలా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు.వార్డులలో మీకు ఏ సమస్య ఉన్నా ఇప్పుడు కౌన్సిలర్ గా నిలబడే అభ్యర్థులు గెలిచిన తరువాత వాళ్ల ద్వారానే మీ సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు.మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం రావాలంటే ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే ఎన్నుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఇంచార్జ వెంకట్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గం ఇంచార్జ మహేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, దయానంద్ యాదవ్,సుదర్శన్,శ్రీకాంత్ రెడ్డి, అకిటి నవీన్ రెడ్డి,రఘుపతిరెడ్డి,మద్దుల శ్రీనివాస్ రెడ్డి, రణదీప్ రెడ్డి,సందీప్ గౌడ్,నాగరాజు,మహిళ నాయకురాలు,సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో నిర్మిస్తున్న గ్యాస్ గోడౌన్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలి.





## ఉప్పల్ భగాయత్ వాసుల డిమాండ్

### ఉప్పల్ డిసి,టౌన్ ప్లానింగ్ అధికారులకు వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు

**ఉప్పల్,జనవరి31(సూర్యరేఖ) :** ఉప్పల్ భాగాయత్ ప్రాంతంలో కొత్తగా నిర్మిస్తున్న గ్యాస్ గోడాన్ తక్షణమే నిలిపివేయాలని కోరుతూ ఉప్పల్ డిప్యూటీ కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఫిర్యాదు చేశారు.గ్యాస్ గోడౌన్ నిర్మాణం పట్ల స్థానిక ప్రజలు మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాంతానికి అతి సమీపంలో ప్రమాదకర గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజల ప్రాణ భద్రతకు తీవ్రమైన ముప్పు కలుగుతుందని,మేము భావిస్తున్నామని అధికారులకు వివరించారు.ఈ ప్రాంతంలో గృహాలు అధికంగా ఉండటంతో పాటు చిన్నపిల్లలు,వృద్ధులు కూడా ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్నారు.గ్యాస్ సిలిండర్ల నిల్వ గోదాం ఉండటం వల్ల అగ్ని ప్రమాదాలు లేదా పేలుళ్లు జరిగే అవకాశం ఉందని,అలాంటి ఘటనలు సంభవిస్తే భారీ ప్రాణనష్టం ఆస్తి నష్టం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఎప్పటికప్పుడు భయాందోళనలకు గురవుతు న్నారని అధికారులకు విన్నవించారు.ఈ గోదాం నిర్మాణానికి అవసరమైన భద్రతా ప్రమాణాలు,ఫైర్ సేఫ్టీ అనుమతులు,టౌన్ ప్లానింగ్ అనుమతులు, ఇతర సంబంధిత శాఖల అనుమతులు సరైన విధంగా పొందబడినాయా అనే విషయంపై మాకు అనుమానం ఉందని,అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.నివాస ప్రాంతంలో ఇటువంటి ప్రమాదకర గోదాం అనుమతించడం ప్రభుత్వ నియమావళులకు విరుద్ధంగా ఉండే అవకాశం ఉందని,ఈ సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ఉప్పల్ భాగాయత్ వాసులు,మహిళల తరఫున టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నాగిరెడ్డి,డిప్యూటీ కమిషనర్ గోధుమల రాజు,లకు అధికారికంగా ఫిర్యాదు అందజేశారు.ప్రజల భద్రతకు సంబంధించిన అత్యవసర అంశంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.అందువల్ల సంబంధిత అధికారులు ఈ గ్యాస్ గోదాం నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి,పూర్తి స్థాయి పరిశీలన జరిపించి,ప్రజల ప్రాణ భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అవసరమైతే ఈ గోదాంను నివాస ప్రాంతం నుండి దూరంగా మార్చే చర్యలు చేపట్టాలని అసోసియేషన్ తరపున విన్నవించారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి.

## మొదటి వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కర్నాటి నాగమణి

**ఖమ్మం,జనవరి31(సూర్యరేఖ):** బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో చేసిన పరిపాలన,ఇచ్చిన సంక్షేమ అభివృద్ధి పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయని మున్సిపాలిటీ పరిధి మొదటి వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కర్నాటి నాగమణి అయ్యప్పరెడ్డి అన్నారు.శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ...తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశారని,వారు చేసిన అభివృద్ధితోనే మేము విజయం సాధిస్తామని అన్నారు. కప్పలబంధం గ్రామంలో మొదటి వార్డు పరిధిలో డ్రైనేజీ సమస్య,మంచినీటి సమస్య ఉందని,వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కౌన్సిలర్ అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మండల బీఆర్ఎస్ నాయకులు,గ్రామ బీఆర్ఎస్ నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మొదటి వార్డులో విజయం సాధించి వార్డు పరిధిలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం చేసే దిశగా పని చేస్తామని వార్డు సభ్యులకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి





గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కర్నాటి చిన్నవెం కటరెడ్డి,కర్నాటి సాంబశివ రెడ్డి,కర్నాటి సదాశి వరెడ్డి,తల్లపురెడ్డి కోటిరెడ్డి,మాజీ సర్పంచ్ నంది గామ ప్రసాద్,మాజీ ఉపసర్పంచ్ మందపాటి మాధవరెడ్డి, ఎర్రమల చెన్నారెడ్డి,ఉపేందర్ రెడ్డి,పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో 18మంది పోలీస్ అధికారుల పదవీ విరమణ..

## ఘనంగా వీడ్కోలు పలికిన కమిషనర్ వి.సి.సజ్జనార్







**నాంపల్లి,హైదరాబాద్,జనవరి21(సూర్యరేఖ) :** హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘ కాలం సేవలందించి,శనివారం పదవీ విరమణ పొందుతున్న18మంది పోలీసు అధికారులకు నగర పోలీసు కమిషనర్ వి.సి.సజ్జనార్ ఘనంగా వీడ్కోలు పలికారు.రిటైర్ అవుతున్న వారిలో ఒకరు ఆఫీసు సూపరింటెండెంట్,ఆరుగురు ఎస్.ఐ.లు,ఏడుగురు ఏ.ఎస్.ఐలు,నలుగురు హెడ్ కానిస్టేబుళ్లు ఉన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ...పదవీ విరమణ పొందుతున్న అధికారులందరికీ తన తరపున,హైదరాబాదు సిటీ పోలీసు విభాగం తరపున శుభాకాంక్షలు తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు,అలాగే కోవిడ్ వంటి క్లిష్ట సమయాల్లో వారు అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. సుమారు 33 నుండి42ఏళ్ల పాటు నిబద్ధతతో పనిచేసిన ఇలాంటి అనుభవజ్ఞులైన అధికారులు వెళ్తుండటం శాఖకు కొంత బాధాకరమైనా ఇది సహజమైన ప్రక్రియ అని పేర్కొన్నారు.పదవీ విరమణ అనేది కొత్త ఆరంభమని,శేష జీవితాన్ని కుటుంబంతో కలిసి ఆరోగ్యంగా,ఉత్సాహంగా గడపాలని కోరారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూపంలో వచ్చే నగదును ప్రభుత్వ బ్యాంకులు లేదా పోస్టాఫీసుల్లో భద్రపరుచుకోవాలని,అధిక లాభాల ఆశ చూపే మోసగాళ్ల పట్ల,ముఖ్యంగా సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ సీపీ లా అండ్ ఆర్డర్ సౌత్ రేంజ్ తఫ్సీర్ ఇక్బాల్,సి.ఎ.ఓ.శ్రీనివాసులు,పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఎన్.శంకర్ రెడ్డి,సెక్రటరీ ఆసిఫ్ ఖాన్,తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత-జీవితానికి రక్షణ..

## వాహనదారులకు హెల్మెట్,లు పంపిణీ చేసిన జన్ సేవా సంఘ్







**మేడ్చల్,జనవరి31(సూర్యరేఖ):** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని చెక్ పోస్ట్,లో జన్ సేవాసన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి,సిఐ మధుసూదన్ హాజరయ్యారు.ఐ.ఆర్.బి గోల్కొండ ఎక్స్ప్రెస్ వేప్రైవేట్ లిమిటెడ్ వారి చేత హెల్మెట్,ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరు విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు.టూవీలర్ నడిపేవారు వెనుక కూర్చునే వారు కూడా విధిగా హెల్మెట్ తప్పకుండా ధరించాలని తెలిపారు. అదేవిధంగా ఫోర్ వీలర్ వాహనం నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని,తాగి వాహనాలు నడపకూడదని సూచించారు.మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరగడం మాత్రమే కాకుండా కుటుంబాలు సైతం రోడ్డుపై పడుతాయని అన్నారు. అతివేగంగా వాహనాలను నడిపి ఎదుటి వాళ్లను ఇబ్బందులకు గురి చేయకూడదని తెలిపారు. జాతీయ రహదారిపై ఇష్టానుసారంగా వాహనాలు నిలపకూడదని ఇస్తాను సారంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం ద్వారా ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని డ్రైవర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై పరశురాం,ట్రాఫిక్ సిబ్బంది,జన్ సేవా సంఘ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపుకై సమిష్టిగా కృషి చేయాలి..




**మేడ్చల్,జనవరి31(సూర్యరేఖ):** ఎల్లంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా బీజేపీ పార్టీ నూతన అభ్యర్థులతో శనివారం ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఫంక్షన్ హాల్ లో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం,ఎన్నికల వ్యూహాలు, ప్రచార విధానాలపై అభ్యర్థులకు మార్గనిర్దేశం చేయడం జరిగిందని అన్నారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ...నూతనంగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు పార్టీ సిద్ధాంతాలు,పార్టీ నిర్మాణం,క్రమశిక్షణ,ప్రజలతో నేరుగా మమేకం అయ్యే విధానాలపై నాయకులు విస్తృతంగా వివరించారు. ఎన్నికల సమయంలో ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని,పార్టీ గెలుపు కోసం సమయాయత్నంతో ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు,అభివృద్ధి పథకాలు, బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అభ్యర్థులకు సూచించారు. ఇంటింటికీ చేరుకుని ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా పని చేయాలని తెలిపారు.పార్టీ బలోపేతానికి నాయకులందరూ అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి,ఎల్లంపేట మున్సిపల్ ఇంచార్జ్ సామ రంగారెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకులు నందరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు జగన్ గౌడ్,హంసరాణి,జిల్లా కార్యదర్శి నరేందర్ రెడ్డి,ఎల్లంపేట మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్,మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు శైలజ హరినాథ్,సీనియర్ నాయకులు పోచయ్య, శ్రీనాథ్ రెడ్డి,పూడూరు నరసింహరెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# బీ-ఫాంలు దక్కేది ఎవరికో..

## భారీగా నామినేషన్లు దాఖలు చేసిన ఆశవహులు..

## ఉత్కంఠ రేపుతున్న మున్సిపల్ ఎన్నికల వేడి..



**సంగారెడ్డి,జనవరి31(సూర్యరేఖ) :** పురపోరులో మొదటి ఘట్టం నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది.ఆశావహులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు.ఉమ్మడి జిల్లాలోని19 పురపాలికల్లోని కొన్ని వార్డుల్లో ఒకే పార్టీకి చెందిన ముగ్గురు,నలుగురు నామపత్రాలు సమర్పించారు. ఇప్పటికీ అన్ని పురపాలికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు తాము ప్రకటించిన అభ్యర్థులకు బీ-ఫాంలు జారీ చేయలేదు.దీంతో కాంగ్రెస్,భారాస ,భాజపాలో టికెట్లు ఆశిస్తున్న ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.

**బరిలో ముఖ్యనేతలు, బంధువులు..** ఇస్నాపూర్ మున్సిపల్ ఛైర్మన్ పదవిని ఆశిస్తున్న కాంగ్రెస్ నాయకుడు నీలం మధు తన సతీమణి కవితను నాలుగో వార్డు నుంచి బరిలో నిలుపుతున్నారు.హుస్నాబాద్ పురపీఠంపై ఆశతో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కేడం లింగమూర్తి 17వ వార్డు నుంచి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు నామినేషన్ దాఖలు చేశారు. నారాయణఖేడ్ 8వ వార్డు నుంచి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ సోదరుడు నగేష్ షెట్కార్ బరిలోకి దిగుతున్నారు.

**-చేరికలు..సస్పెన్షన్లు....** కౌన్సిలర్‌గా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న నేతలు పార్టీ ముఖ్యనేతల నుంచి హామీ లభించకుంటే కండువా మార్చేస్తున్నారు.మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుప్రభాత్‌రావు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి భారాస గూటికి చేరారు.సంగారెడ్డి 30వ వార్డు నుంచి నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ కౌన్సిలర్ నాగరాజును కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆపార్టీ నేతలు ప్రకటించారు. జహీరాబాద్ పురపాలికలో కాంగ్రెస్ టికెట్ల కేటాయింపులో గందరగోళం నెలకొంది.

**-మొదలైన బుజ్జగింపులు..** మెదక్‌లో 32 వార్డులకు గాను కాంగ్రెస్ నుంచి 89, భారాస నుంచి 91మంది నామపత్రాలు దాఖలు చేశారు.అందోలు-జోగిపేటలో 20 వార్డులకు గాను కాంగ్రెస్ నుంచి 57,భారాస నుంచి 40మంది ఆశావహులు నామినేషన్లు దాఖలు చేశారు. గుమ్మడిదలలో 18వార్డులకు కాంగ్రెస్ నుంచి 68, భారాస నుంచి 46 మంది,భాజపా నుంచి 27మంది నామినేషన్లు సమర్పిం చారు .గడ్డపోతారంలో కాంగ్రెస్ నుంచి 44,భారాస నుంచి 62మంది నామినేషన్లు వేశారు. నారాయణఖేడ్,గజ్వేల్,తూప్రాన్,దుబ్బాక, హుస్నాబాద్,చేర్యాల,సంగారెడ్డిలలో భారీగా నామినేషన్లు అందజేశారు.దీంతో పార్టీ టికెట్‌పై హామీపొందిన అభ్యర్థులు ఇతర పోటీదారులను బుజ్జగించే పనిలో ఉన్నారు.

# బెల్లంపల్లి మున్సిపాలిటీలో నామినేషన్ల పరిశీలన పూర్తి..



**బెల్లంపల్లి,జనవరి30(సూర్యరేఖ):** మున్సిపల్ కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం, మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం రెండువందల యాభై రెండు మంది అభ్యర్థులు మూడు వందల అరవై ఒకటి నామినేషన్లు దాఖలు చేశారు.దాఖలైన నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు నిబంధనల ప్రకారం సమగ్రంగా పరిశీలించి స్క్రుటిని నిర్వహించారు.పరిశీలన అనంతరం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను మున్సిపల్ కార్యాలయ నోటీసు బోర్డులో అధికారికంగా ప్రదర్శించారు.ఈ ప్రక్రియ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు.

# సేవ చేయడానికి వస్తున్న..నన్ను గెలిపించండి..

## 7వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శివనూరి శ్రీకాంత్





**మేడ్చల్,జనవరి31(సూర్యరేఖ) :** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు బిజెపి పార్టీ అభ్యర్థిగా శివనూరి శ్రీకాంత్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ...సేవ చేయడానికి వస్తున్న నన్ను ఆదరించండి,నన్ను గెలిపించండి అని ప్రచారంలో దూసుకు వెళున్నాడు.తనను నమ్మి బిజెపి పార్టీ అధిష్టానం బిఫామ్ ఇచ్చినందుకు బిజెపి పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.7వ వార్డు ప్రజలందరూ తప్పకుండా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ అందేలా చూస్తానని,వార్డులో నెలకొన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం..

## పుర ఎన్నికల్లో తొలి అంకం ముగింపు..

## పురపాలికల్లో భారీగా నామినేషన్లు



**మెదక్,జనవరి31(సూర్యరేఖ):** పుర ఎన్నికల నేపథ్యంలో తొలి అంకం ముగిసింది. కీలకమైన నామినేషన్ల పర్వానికి తెరపడింది. శుక్రవారం చివరిరోజు కావడంతో అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు చేశారు. జిల్లాలోని మెదక్, తూప్రాన్,నర్సాపూర్,రామాయంపేట మున్సిపాలిటీలలో శుక్రవారం ఒక్కరోజే 375 నామపత్రాలు సమర్పించారు.మూడు రోజుల్లో 668 దాఖలయ్యాయి.

**ఏమవుతుందో ఏమో..** అత్యధికంగా మెదక్‌లో నామినేషన్లు వేశారు.ఆయా పురపాలికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఇంతవరకు అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఒకే పార్టీ నుంచి టిక్కెట్లు ఆశిస్తున్న అభ్యర్థులంతా బీ-ఫాం లేకుండానే నామపత్రాలు సమర్పించారు.ఒక వేళ బీ-ఫాం దక్కకపోతే స్వతంత్రులుగా బరిలో నిలవాలనుకుంటున్నట్లు సమాచారం. దీంతో ప్రధాన పార్టీలకు రెబెల్స్ బెడద తప్పేలా లేదు.అభ్యర్థుల ఎంపిక ప్రధాన పార్టీల నాయకులకు కత్తిమీద సాములా మారింది.బీఫాం ఎవరికి దక్కుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది.ప్రధాన పార్టీల నుంచి బీఫాం దక్కలేదంటే బీఎస్పీ,ఎంఐఎం,సీపీఐ,ఆల్ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచైనా బరిలో నిలిచే అవకాశం లేకపోలేదు.నర్సాపూర్‌లో భాజపా అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్‌రావు హాజరయ్యారు.మెదక్‌లో పలువురు ఊరేగింపుగా తరలివచ్చారు.

**శనివారం నాడు పరిశీలన..** నామపత్రాలను అధికారులు శనివారం పరిశీలించనున్నారు.ఇందులో సరైన ధ్రువపత్రాలు, నామపత్రంలో ఏదైనా పూరించకపోతే తిరస్కరించే అవకాశం ఉంటుంది.తిరస్కరించిన వాటిపై వచ్చేనెల 1న అప్పీలు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 2న వాటిని పరిష్కరిస్తారు.3న నామపత్రాల ఉపసంహరణతో పాటు అభ్యర్థుల తుదిజాబితా వెలువడుతుంది.

# బీజేపీ ఆసిఫ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ముఖేష్ చెన్నబత్నీ చేతుల మీదుగా క్రికెట్ కిట్స్ పంపిణి..




**నాంపల్లి,హైదరాబాద్, జనవరి 31(సూర్యరేఖ) :** సికింద్రాబాద్ లోక్‌సభ నియో జకవర్గం పరిధిలోని చింతల్ బస్తీ రామ్ లీలా మైదానంలో భారతీయ జనతా పార్టీ నాంపల్లి శాసనసభ నియోజకవర్గం,ఆసిఫ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ముఖేష్ చెన్నబత్నీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడా ఉత్సాహవంతులు క్రికెట్ కిట్స్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువతలోని అపారమైన శక్తి సామర్థ్యాలను వెలికితీసేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఒక గొప్ప వేదికగా నిలుస్తాయని అన్నారు.క్రీడలు మనస్సు,శరీరాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని,మానసిక స్థైర్యాన్ని పెంపొందించడం,క్రమశిక్షణ,శారీరక తాకత్తు పెంచడం,జట్టు సహకారం అభివృద్ధి చేయడం వంటి అంశాలను కలిగిస్తున్నాయనీ అయన తెలిపారు.క్రీడలు వ్యక్తులకు జీవన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడానికి తగిన ఆత్మవిశ్వాసం,అంతఃశక్తిని అందిస్తాయని ఆయన తెలిపారు.వికసిత భారత్ లక్ష్య సాధనలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయప డ్డారు.ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఈ పోటీలను కేవలం పోటీల్లా కాకుండా,ఒక 'క్రీడా పండుగ'లా నిర్వహించాలని ఎప్పుడూ ప్రోత్సహిస్తారని ఆయన గుర్తుచేశారు

# రాయికల్ మున్సిపల్ 9వ వార్డు నుండి బత్తిని కుటుంబం మరోసారి పోటీ.!



**రాయికల్,జనవరి31(సూర్యరేఖ):** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీలో 9వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా బత్తిని మహేశ్వరి నాగరాజు శనివారం నామినేషన్ వేశారు.గత మున్సిపల్ ఎన్నికలలో ఈ తొమ్మిదవ వార్డు నుండి బత్తిని వారు పోటీ చేసి ఓడిపోయారు.ఈసారి మరోసారి పరీక్షించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,పద్మశాలి సేవా సంఘం కార్యదర్శి కడకుంట్ల నరేష్,మూడో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రాకేష్ నాయక్,కాంగ్రెస్ మండల కార్యదర్శి మహేందర్ గౌడ్,కుమ్మర్పల్లి సర్పంచ్ గుమ్మడి సంతోష్ రాయికల్,మాజీ ఉపసర్పంచ్ బాపురపు నర్సయ్య,బత్తిని నాగరాజు,బత్తిని భూమయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసి తల్లుల వన ప్రవేశంతో ముగిసిన జాతర





## జనారణ్యాన్ని వీడి వనం బాట పట్టిన వన దేవతలు..

### జిఎం రాధాకృష్ణకు వెల్లువెత్తుతున్న భక్తుల ప్రశంసలు..

**మందమర్రి,జనవరి31(సూర్యరేఖ):** మందమర్రి ఏరియాలోని ఆర్కె1గని సమీపంలో గల పాల వాగు వద్ద గత మూడు రోజులుగా భక్తులకు దర్శనం భాగ్యం కల్పించి మొక్కలు చెల్లించున్న సమ్మక్క-సారలమ్మలు జనారణ్యాన్ని వీడి శనివారం వనం బాట పట్టారు.గత మూడు రోజులుగా నిర్వహించిన జాతరలో ఆదివాసీల ఆత్మాభిమానానికి, సంస్కృతికి ప్రతీకలుగా, వనదేవతలుగా నిలిచిన సమ్మక సారలమ్మల రాకతో వనమంతా జనమయ్యింది.భక్తుల కోర్కెలు తీర్చేందుకు అడవిలో కొలువుతీరిన దేవతలు వనంలో నుండి జనంలోకి వచ్చిన సమ్మక్క- సారలమ్మ,పగిడిద్దరాజు,గోవింద రాజులు గద్దెలపై కొలువుతీరి మూడు రోజుల పాటు భక్తులకు దర్శన భాగ్యం కల్పించి పూజలందుకొని మొక్కలు చెల్లించుకున్న దేవతలు జనారణ్యాన్ని వీడి తిరిగి వన ప్రవేశంతో గిరిజన జాతర ముగిసింది.ఈ సందర్భంగా చివరి రోజు శనివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందమరి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ విచ్చేసి పూజలు నిర్వహించి డప్పు వాయిద్యాల నడుమ అమ్మవార్లను ఘనంగా వనంకు సాగనంపారు.

-జిఎం ఎన్.రాధాకృష్ణకు వెల్లుతుతున్న భక్తుల ప్రశంసలు

ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణా ప్రత్యేక చొరవతో భక్తులకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా, సకల సౌకర్యాలతో పాటు అన్ని ఏర్పాట్లు చేయడంతో భక్తుల ప్రశంసలు అందుకున్నారు.ఈ జాతరలో బతుకమ్మపై అమ్మవారి దర్శనం, శివలింగంపై నిరంతరం సెలయేరులా పారె సెట్టింగ్, సెల్ఫీ పాయింట్,అమ్మవార్ల ప్రతిరూపాలతో కూడిన రంగుల రంగుల గుట్ట ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతర ఏర్పాట్లపై భక్తజనం హర్షం వ్యక్తం చేశారు.అలాగే ఏసీపీ రవికుమార్ సారథ్యంలో సిఐ పర్స రమేష్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎస్సైలు,షిటీమ్స్, పోలీసులు నిరంతర పర్యవేక్షణతో ఎటువంటి సంఘటనలకు చోటు లేకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో విజయవంతంగా జాతర ముగిసింది.జాతర విజయవంతానికి గుర్తింపు యూనియన్ నాయకులు,సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది,సివిల్ సిబ్బంది, ఏరియాలోని అన్ని డిపార్ట్ మెంట్ లు అందరూ సమష్టిగా కృషి చేయడంతో కోట్లాది మంది భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే జాతర ఘనంగా పరిసమాప్తం అయ్యింది.చివరి రోజు పూజ కార్యక్రమంలో ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,డీజీఎం పర్సనల్ అశోక్,ఐఈడి డీజీఎం కిరణ్ కుమార్,ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్లు భీమనాధుని సుదర్శన్, ఇప్పకాయల లింగయ్య,నాయకులు సివి రమణ,అధికారులు, పూజారులు,కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# మైతాపూర్ దుంప లలితకు గాయత్రి బ్యాంక్ నిర్భయ సేవింగ్ ప్రమాద బీమా..లక్ష రూపాయలు అందజేత

**రాయికల్,జనవరి31(సూర్యరేఖ) :** జగిత్యాల జిల్లా రాయికల్ గాయత్రి బ్యాంకుశాఖలో జరిగిన కార్యక్రమంలో గాయత్రి బ్యాంకు ఖాతాదారులైన దుంపాల రాజిరెడ్డి ప్రమాదవశాత్తు మరణించగా,మృతుడికి గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్,లో గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా నామిని దుంపాల లలితకు రూ.1లక్ష చెక్కును రాయికల్ ఎమ్.ఆర్.ఓ. ఎస్.నాగార్జున చేతులమీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ ఎస్.మధు, సీనియర్ ఆఫీసర్ జి.రాము,జూనియర్ ఆఫీసర్ ఎమ్.ఏ.ఆసీఫుద్దీన్ పాల్గోన్నారు.ఈ సందర్భంగా రాయికల్ ఎమ్.ఆర్.ఓ.ఎస్. నాగార్జున మాట్లాడుతూ...మద్యతరగతి వ్యాపార, ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంకు వారు ఋణాలను ఇస్తున్నారని,నామమాత్రపు చార్జీలతో రూ.1లక్ష ప్రమాద భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యతని



నిర్వర్తించగలుగుతున్నారని అన్నారు. వినియోగదారులకు 24 గంటలు ఎటిఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా రాయికల్ మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నామని అన్నారు అనంతరం బ్రాంచి మేనేజర్ ఎస్.మధు మాట్లాడుతూ...మైక్రో ఎటిఎం,ఎప్స్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుంది.వినియోగదారులకు ఈ కేవైసీ ద్వారా ఖాతాలను ఓపెన్ చేయడం జరుగుతుంది.కేవలం 0.90 శాతం సాలుసరి వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ.8,600/-తో ఋణాలను అందిస్తున్నారని,అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నారని తెలియజేశారు సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో మరియు జిరాక్సును బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నావని,అలాగే కిసాన్ వికాస్ పత్రాలు మరియు పోస్టుఆఫీస్ డిపాజిట్లపై కూడ కేవలం 0.83 పైసలకే అనగా 10 శాతం రేటుకి ఋణసౌకర్యం అందిస్తున్నామని వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.

# మెట్ పల్లి ఆర్టీసీ ఏడీసీ ఇటిక్యాల అనుపురము నాగేశ్వర్ గౌడ్ పదవీ విరమణ సన్మానం

**రాయికల్,జనవరి31(సూర్యరేఖ) :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన అనుపురం నాగేశ్వర్ గౌడ్ మెట్పల్లి ఆర్టీసీ డిపోలో ఏడిసిగా విధులు నిర్వహించి శనివారం పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిపో ఎస్టీఐ ప్రమీల, చంద్రయ్య,సీనియర్ అసిస్టెంట్ శంకర్ రెడ్డి, సెక్యూరిటీ బ్రాహ్మణిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అనుపురం నాగేశ్వర గౌడ్ 38 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు ఆర్టీసీ లో వివిధ హోదాల్లో అద్భుతంగా పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందారని కొనియాడారు.పదవీ విరమణ అనంతరం తమ జీవితాన్ని





కుటుంబ సభ్యుల మధ్య గడపాలని ఆకాంక్షించారు.అనంతరం నాగేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరని,తన పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయని అన్నారు.ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని కోరారు .ప్రజల కోసం అహర్నిశలు పట్టుదలతో ఉద్యోగం చేసి గౌరవప్రదంగా పదవీ విరమణ పొందడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.తదుపరి ఆర్టీసీ ఉద్యోగులు,సిబ్బంది నాగేశ్వర్ గౌడ్ కు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం అందరికీ భోజన ఏర్పాటు చేశారు. రిటైర్మెంట్ ఉద్యోగులు,డ్రైవర్లు కండక్టర్లు,ఏడీసీలు,కుటుంబ సభ్యులు,స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ నేటి యువతకు ఆదర్శనీయం..

### రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పంబాల రాజు



**రాజేంద్రనగర్,జనవరి31(సూర్యరేఖ):** ప్రజా యుద్ధనౌక గద్దర్ నేటి యువతకు ఆదర్శనీయుడని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పంబాల రాజు అన్నారు.శనివారం గద్దర్ 78 వ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పంబాల రాజు మాట్లాడుతూ...గద్దర్ ఎన్నో ఉద్యమాలకు తన సాహిత్యంతో ఊపిరి పోశారన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ అంబేద్కర్ సేన రంగా డివిజన్ అధ్యక్షులు నరసింహ,రాజేందర్ సర్కిల్ ఇంచార్జ్ గొడుగు సంజీవ,జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు పచ్చ నర్సింగ్ రావు,ఉద్యోగ సంఘాల నాయకులు పోతురాజు యాదయ్య,మంత్రి చంద్రశేఖర్,మాజీ అధ్యక్షులు, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్,ఎస్ పెంటయ్య,నాని,ఏఐబీఎఫ్‌పీ బండి నరసింహ,అజయ్,చందు,వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపాలిటీ ఎన్నికలకు 12 వార్డులగాను 71 మంది పోటీ




**రాయికల్,జనవరి31(సూర్యరేఖ) :** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీ ఎన్నికలలో 12 వార్డులకు నూరు నామినేషన్ దాఖలు అయ్యాయ ని,అందులో స్క్రూటీని లో మూడు నామినేషన్లు తిరస్కరించామని 26 నామినేషన్లు అధికంగా వేశారని,అవి పోగా మిగిలిన నామినేషన్లు చెల్లుబాటు అయినాయని ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు తెలిపారు.పార్టీల వారీగా భారతీయ జనతా పార్టీ 18 అభ్యర్థులు,ఇండియా నేషనల్ కాంగ్రెస్ 26 మంది అభ్యర్థులు,భారత రాష్ట్ర సమితి 18 అభ్యర్థులు,జనసేన ఆరుగురు అభ్యర్థులు,స్వతంత్రులు ముగ్గురు మొత్తము 71 నామినేషన్లు అభ్యర్థులు పోటీ చేయవచ్చని కమిషనర్ కీర్తి నాగరాజ్ తెలిపారు.


## రాజేంద్రనగర్ జెడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు సుగుణ పదవీ విరమణ



**రాజేంద్రనగర్,జనవరి31(సూర్యరేఖ):** రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణ ఉపాధ్యాయురాలిగా చేసిన సేవలు చిరస్మరణీయమని గోల్కొండ గోషామహల్ జిల్లా బిజెపి ఇన్చార్జ్ వై.శ్రీధర్, అన్నారు.శనివారం సుగుణ పదవీ విరమణ కార్యక్రమానికి వారు హాజరై ఘనంగా ఆమెనుఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బిజెపి మాజీ అధ్యక్షులు జి.బాబురావు,పెంటయ్య,1982-83 బ్యాచ్ పూర్వ విద్యార్థుల వై.చిన్మయానంద స్వామి,కృష్ణారావు, సుబ్బారావు,వై.వివేకానంద,స్వామి,స్థానిక నాయకులు మంత్రి శేఖర్ సంజీవ,డిఈవో సుసింధర్ రావు,హెడ్మాస్టర్ కూతురు అన్వేష రెడ్డి,భర్త యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొని సన్మానం చేశారు.

## ఇనుప సామాన్ల గోదాంలో కెమికల్ డ్రమ్ము ప్రేలి ఇద్దరికి తీవ్ర గాయాలు..





**నాంపల్లి,హైదరాబాద్,జనవరి31(సూర్యరేఖ) :** కుల్సుంపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూరామ్ సింగ్ పురా ప్రాంతంలో గల స్క్రాప్ ఇనుప సామాన్ల గోదాంలో కెమికల్,తో కూడిన పాత డ్రమ్మును యజమానితో పాటు కార్మికులు కట్ చేసే ప్రయత్నంలో కెమికల్ కారణంగా డ్రమ్ములో గ్యాస్ ఉత్పత్తి కారణంగా డ్రమ్ముకి ఉన్న మూత వేగంగా బయటకు తీసుకువచ్చి (బ్లాస్ట్ జరగడంతో) యజమాని సాయితో పాటు అందులో పని చేసే కార్మికుడు మల్లేష్ కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి.ఈ ఘటనలో యజమాని సాయి కాలు విరిగిపోయినట్లు స్థానికుల సమాచారం వల్ల తెలుస్తుంది.అప్రమత్తమైన స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించడంతో బాధితులు ఇద్దరిని చికిత్స నిమిత్తం ఉస్మానియాకు తరలించారు.సంఘటన స్థలానికి చేరుకున్న కుల్సుంపుర పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ప్లాస్టిక్ నివారణే లక్ష్యం.






## పరిసరాల పరిశుభ్రత,ప్లాస్టిక్ నివారణకు చొరవ చూపాలి..

### అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వీ.సమ్మయ్య

**రాజేంద్రనగర్,జనవరి31(సూర్యరేఖ) :** పరిసరాల పరిశుభ్రత,ప్లాస్టిక్ నివారణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత తీసుకోవాలని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వీ.సమ్మయ్య అన్నారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని వారపు మార్కెట్లలో పరిశుభ్రత,ప్లాస్టిక్ నిషేధంపై డిప్యూటీ కమిషనర్ వి.సమ్మయ్య గత నెల రోజులుగా నిరంతరం ఆదేశాలు జారీ చేస్తూ వచ్చామని తెలిపారు.ఈ ఆదేశాల అమలులో భాగంగా డీపీఓ ఏ.స్వాతి ఆధ్వర్యంలో అన్ని ఆర్పీలు,సిబ్బంది కలిసి మార్కెట్లలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్లాస్టిక్ రహిత సమాజమే డిప్యూటీ కమిషనర్ వీ.సమ్మయ్య ఉద్ఘాటించారు.ప్రజలంతా చైతన్యవంతులై సహరించాలని కోరారు.పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ,కాలుష్య నియంత్రణ లక్ష్యంగా చేపడుతున్న ఈ కార్యక్రమం అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యాపారులు,వినియోగదారులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ,క్లాత్ బ్యాగ్స్ మాత్రమే వినియోగించాలని సూచించారు.వారపు మార్కెట్లలో ప్లాస్టిక్ సంచుల వినియోగం కొంతవరకు నియంత్రణలోకి వచ్చినట్లు తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనల ప్రకారం జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు.అలాగే మార్కెట్ ముగిసిన అనంతరం వ్యాపారులు తమ తమ దుకాణాల పరిసరాలు,రహదారులను తప్పనిసరిగా శుభ్రంగా ఉంచి,చెత్తను నిర్దేశిత చెత్త సేకరణ కేంద్రాల్లో మాత్రమే వేయాలని స్పష్టం చేశారు.ఈ చర్యల వల్ల ఇప్పటికే కొంత మార్పు కనిపిస్తుందని,అయితే ఇది వంద శాతం అమలు కావాలని డిప్యూటీ కమిషనర్ వి.సమ్మయ్య సూచించారు.అత్తాపూర్ సర్కిల్ను పరిశుభ్రంగా,ప్లాస్టిక్ రహితంగా ఉంచేందుకు ప్రజలు,వ్యాపారులు,అధికారులు అందరూ సహకరించాలని కోరారు.

# సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలం..






## ప్రజల సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,కార్పొరేటర్,లకు చిత్తశుద్ది లేదు..

### ప్రజాపాలన అంటే ఇదేనా.! ప్రజలను సమస్యల సుడిగుండంలో దించడమేనా..

### మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్

**రాజేంద్రనగర్,జనవరి31(సూర్యరేఖ) :** ప్రజల సమస్యల పరిష్కారంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్,మైలార్ దేవ్పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లకు చిత్తశుద్ధి లేదని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.శనివారం ఉమ్మడి మైలార్ దేవ్ పల్లి డివిజన్లో ప్రారంభమైన రెండో విడత శుభోదయం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజా ప్రతినిధుల పనితీరును ఎండగట్టారు.ప్రధానంగా బృందావన్ కాలనీ పరిసర ప్రాంతాలలో పర్యటించారు.ఆయా కాలనీలో బస్తీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ...స్థానిక శాసనసభ్యులు స్థానిక కార్పొరేటర్ నివాసాలకు కూత వేటు దూరంలో ఉన్న బస్తీలు దుస్థితి ఆగమ్యగోచరంగా ఉందని,నిత్యం మురుగు నీటితో కృష్ణ గోదావరి నదిలాగా యేరులై పారుతున్నాయని అధికారులు నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తూ పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజాపాలన అంటే ఇదేనా ప్రజలను సమస్యల సుడిగుండంలో దించడమేనా ప్రభుత్వం పని అని ఘాటుగా విమర్శించారు.ప్రజలు కడుతు న్న టాక్స్ పైసలు ఏమవుతున్నాయో,నిధులు ఎటు దారి తప్పుతున్నాయో,పేద ప్రజలను సమస్యలు పట్టించుకోకుండా విహారయాత్రలు చేయటం ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వెంకటేష్ ఆగ్ర హం వ్యక్తం చేశారు.ఈ నాయకులకు ఓట్లు వేసిన పాపానికి సొంత నిధులతో పనులు చేసుకోవడం అవుతుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారని అడుగడుగునా బస్తీ వాసులు మొరపెట్టుకుంటు న్నారని, వారి బాధ వర్ణణాతీతమని ఆవేదన చెం దారు. కావున స్థానిక ప్రజా ప్రతినిధులు అయిన ఎమ్మెల్యే కానీ,కార్పొరేటర్ కానీ ఈ సమస్యలపై దృష్టి సారించి వెంటనే కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోలన్ సుభాష్ రెడ్డి,పోయిల జీవన్ దాస్,రా ముయాదవ్,యూత్ అధ్యక్షులు రఘు యాదవ్, రాజేష్ యాదవ్, ఎడ్లకాడి సూర్యం ,గుమ్మడి కుమార్,సునీల్,ఆర్ కుమార్,బాలరాజు యాద ్వ్,అశోక్,చంద్రశేఖర్, గౌతమ్,అనిల్,చికెన్ రాజు, జి రాజు,వెంకటరవ ుణ,సంఘం సతీష్,సలీం ,అరుణరెడ్డి,ప్రసన్న, సుగుణమ్మ,పద్మ,పుష్పమ్మ,గోపాల్ నాయక్,సురేందర్ యాదవ్, లోకేష్ ,ప్రవీణ్,సన్నీ,పోతరాజు ్మేష్,నరేష ్,బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏళ్ల నాటి భూసమస్యలకు క్షేత్రస్థాయి పరిష్కారం.

## ఎద్దుల బండిలోనే ప్రజల వద్దకు వెళ్లిన సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్



**బెల్లంపల్లి,జనవరి31(సూర్యరేఖ) :** ఏళ్లుగా పరిష్కారం కాని భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ క్షేత్రస్థాయిలో వినూత్న చర్యలు చేపట్టారు.అధికారిక వాహనాలను పక్కనపెట్టి,ఎ ద్దుల బండిలోనే గ్రామాల్లోకి వెళ్లి భూ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా పాలనను ప్రజల వద్దకు తీసుకువెళ్లారు.భూవివాదాలపై ఫైళ్లలోనే పరిమితం కాకుండా, సమస్య ఉన్న భూముల వద ్దకే వెళ్లి సరిహద్దులు, పత్రాలు,వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తూ బాధితుల మాట నేరుగా వినడం సబ్ కలెక్టర్ ప్రత్యేకతగా నిలిచింది.ప్రజల కష్టాలను అర్థం చేసుకుంటూ, నిబంధనల ప్రకారం త్వరితగ ్తిన పరిష్కార చర్యలు తీసుకో వాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కన్నెపల్లి ఎమ్మార్వో రాంచెం దర్ రావు,రెవెన్యూ సిబ్బంది, శ్రీమాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగ ్రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని సహకారం అందించారు.సబ్ కలెక్టర్ తీసుకున్న ఈ ప్రజాకేంద్రిత చర్యలు గ్రామస్తుల్లో విశ్వాసాన్ని పెంచాయి. ప్రభుత్వ అధికారి అంటే కార్యాల యంలో కూర్చునే వ్యక్తి అనే భావనను మార్చు తూ...ప్రజల మధ్యకు ె ెల్లి సమస్యల మూలాన్ని తెలుసుకుని పరిష్కారం సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ పనితీరు ఆదర్శంగానిలుస్తోందనిస్థానికులు ప్రశంసిస్తున్నారు.

# ప్రజావాణి రద్దు..

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట(ధన్వాడ),జనవరి31 (సూర్యరేఖ) :** 2వ సాధారణ మున్సి పల్ ఎన్నికలు-2026 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించు వివరాలను పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ప్రజలు,దరఖాస్తు దారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి



**మందమర్రి,జనవరి31(సూర్యరేఖ) :** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరమని అర్హులైన నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు ఆకుల అంజయ్య కోరారు.మండలంలోని ఆదిల్ పేట గ్రామానికి చెందిన నైతం రామయ్యకు మంజూరైన రూ.40 వేల రూపాయల చెక్కును శనివారం బాధితునికి అందజేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..నిరుపేదల సంక్షేమం కొరకు బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నర్సింగోజు తిరుపతి,గోదారి రాజేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎనగందుల మల్లేష్,వార్డు సభ్యులు హనుమండ్ల అంజి,ఆకుల వేణు,నైతం మధు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ మండల స్థాయి పోటీలను విజయవంతం చెయ్యండి

### ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్



**మందమర్రి,జనవరి31(సూర్యరేఖ) :** మండల కేంద్రంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఫిబ్రవరి 2న ఉదయం 9గంటలకు అట్టహాసంగా నిర్వహించనున్న సీఎం కప్ మండల స్థాయి పోటీలను విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.రాజేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పట్టణ పురపాలక సంఘం కమిషనర్,క్యాతన్ పల్లి పుర పాలక సంఘం కమిషనర్,మండల విద్యాధికారుల సహకారంతో గ్రామీణ, పట్టణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ఖో,ఖో,కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్,అథ్లెటిక్స్,యోగ,కరాటే చెస్ ఆటలకు సంబంధించి అంతర్జాలంలో దరఖాస్తు చేసుకున్న క్రీడాకారులు మండల, గ్రామస్థాయి విజేతలు పోటీలలో పాల్గొనాలని,రిజిస్ట్రేషన్ చేసుకున్న రుజువు పత్రాలను క్రీడాకారులు వెంట తీసుకొని రావాలని సూచించారు.

# టప్పాచబుత్రా ఇన్స్పెక్టర్ జి.బాలకృష్ణ ను సన్మానించిన నవరతన్ ఇండోరియా బృందం



**నాంపల్లి,జనవరి31(సూర్యరేఖ) :** టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ సర్కిల్ నూతన ఇన్స్పెక్టర్ గా జి.బాలకృష్ణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పరశురామ్ సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు నవరతన్ ఇండోరియా బృందం మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛ అందజెసి స్వాగత అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నవరతన్ ఇండోరియా మాట్లాడుతూ..ప్రజల మాన,ప్రాణ రక్షణకోసం,శాంతి భద్రతల విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో టప్పాచబుత్రా ఇన్స్పెక్టర్ తో పాటు సిబ్బందిని సన్మానించిన వారిలో గిరీష్ జోషి ఠాకూర్,దినేష్ సింగ్ ఠాకూర్,మనోజ్ సింగ్,లోకేష్ ఇండోరియా,రోహన్ జోషి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొనుగోలు యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే.....

- మండల వ్యవసాయ శాఖ అధికారి శ్వేత కుమారి...

**కొల్చారం,జనవరి31(సూర్యరేఖ) :** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కొల్చారం మండలంలో యూరియా కొనుగోళ్లు "యూరియా బుకింగ్ యాప్" ద్వారా మాత్రమే చేయబడుతుంది.యూరియా కోసం రైతులు సంబంధిత లింక్ మీద క్లిక్ చేసి,యాప్ డౌన్లోడ్ చేసుకొని మొబైల్ నెంబర్ తో లాగిన్ కావాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్వేత కుమారి తెలిపారు.కొల్చారం మండలంలో యూరియా అందుబాటులో ఉన్న ఏ డీలర్ వద్ద అయినా యాప్ లో బుక్ చేసుకొని షాప్ లో బుకింగ్ చేసిన తర్వాత వచ్చిన మెసేజ్,భూమి పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు డీలర్ కు ఇచ్చి యూరియా పొందవలెనని ఆమె సూచించారు.

# .వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ 2026-27..

..నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యక్ష విక్షణ..



**నాంపల్లి,జనవరి31(సూర్యరేఖ) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ 2026 ను ప్రజల వరకు చేరవేసేందుకు కేంద్ర బడ్జెట్ ప్రచార్ అభియాన్-2026 కార్యక్రమంలో భాగంగా నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం వేదికగా ఫిబ్రవరి 1 ఉదయం 11 గంటలకు బడ్జెట్ 2026 ప్రత్యక్ష ప్రసారాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు బిజెపి సంస్థాగత పదాధికారులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలతో కలిసి సమిష్టిగా వీక్షించనున్నారని భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గంజి రఘునాథ్ ఓ ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి.

నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ.



**నారాయణపేట,జనవరి31(సూర్యరేఖ) :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ భగత్ సింగ్ భవన్ లో నిర్వహించిన సమావేశంలో పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ,పీవైఎల్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్,జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దులు మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి దాదాపు 2 ఏళ్లకు పైగా కావస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో నామమాత్రంగానే వ్యవహరిస్తున్నదని కొన్ని కాళీలను మాత్రమే భర్తీ చేసి చేతులు దులుపుకున్నాయని అన్నారు.రాష్ట్రంలో పీజీలు,బీఈడీలు పూర్తి చేసిన యువతి యువకుల వేలాది మంది ఉపాధి లేక నానా ఇబ్బందులు పడుతున్నారని వాళ్లకు ఇస్తామని వాగ్దానం చేసిన నిరుద్యోగ భృతి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు.అందుకే తక్షణమే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు.ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని,నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యకులు వై.అంజి,జిల్లా సహాయ కార్యదర్శి మధు జిల్లా నాయకులు యల్లప్పు,కృష్ణ,మహేష్,కొండ అంజి,సంతోష్ పాల్గొన్నారు.

# వాల్వు మరమ్మత్తుతో ఆగిన సరఫరా.. వెంటనే పునరుద్ధరించిన అధికారులు.



**హైదరాబాద్ జనవరి31**కుకట్‌పల్లి పరిధిలో ప్రధాన తాగునీటి పైప్‌లైన్ మెట్రో పిల్లర్ నెం. 828 వద్ద వాల్వ్ షట్టర్ అకస్మాత్తుగా విరిగిపోవడంతో రోడ్డుపై నీరు ఉప్పొంగి ప్రవహించి, వాహనాల రాకపోకల్లో ఆటంకం ఏర్పడింది.ట్రాఫిక్ పోలీసుల నుండి సమాచారం అందగానే, జలమండలి స్థానిక సీజీఎం, జీఎం, డీజీఎంలతో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరి పరిస్థితి సమీక్షించారు.జలమండలి ట్రాన్స్‌మిషన్ విభాగం, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేస్తూ తక్షణమే నీటి సరఫరాను నిలిపివేసి, మరమ్మతులు చేపట్టారు. అనంతరం నీటి సరఫరాను సాధారణ స్థితికి పునరుద్ధరించారు.ఈ ఘటన కారణంగా ఓఎం డివిజన్--9 పరిధిలోని కుకట్‌పల్లి, బాలాజీ నగర్ మరియు భాగ్యానగర్ ప్రాంతాల్లో ఉన్న సుమారు 3000 కనెక్షన్లకు తాత్కాలికంగా నీటి సరఫరా ఆలస్యం జరిగింది. ప్రస్తుతం నీటి సరఫరా పూర్తిగా సాధారణ స్థితికి చేరింది.

# చేసింది మేమే..చేసేది మేమే.

- బిఆర్ఎస్ పార్టీ బి ఫారం ల అందజేత కార్యక్రమంలో

- మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**- నారాయణపేట,జనవరి31(సూర్యరేఖ) :** 70 ఏళ్లుగా వెనక్కి నెట్టి వేయబడిన నారాయణపేట నియోజకవర్గాన్ని గత 10 ఏళ్లుగా అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ పార్టీ అని మళ్లీ అభివృద్ధి చేసేది కూడా బిఆర్ఎస్ పార్టీ అని నారాయణ పేట మాజీ ఎమ్మెల్యే,జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారాయణపేట జిల్లా కేంద్రంలో తొలగించిన చిన్న పిల్లల ఆసుపత్రి ముందు నారాయణపేట మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున పోటీ చేయనున్న అభ్యర్థులకు పార్టీ బి ఫారంలను ఎన్నికల పార్టీ ఇంచార్జి జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో కలసి అందజేశారు.ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో 24 వార్డులలో నారాయణపేట ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే తిరిగి చిన్న పిల్లల ఆసుపత్రిని ఏర్పాటు చేయించే బాధ్యత తనదని పిలుపునిచ్చారు .నారాయణపేట జిల్లాకు అనుగుణంగా తాను జిల్లా ఆసుపత్రిని ఏర్పాటు చేయించడం జరిగిందని,అంతేగాని జిల్లా ఆసుపత్రి పేరుతో నారాయణపేటలో ఉన్న చిన్న పిల్లల ఆసుపత్రి అదేవిధంగా ఏరియా ఆసుపత్రులను కాంగ్రెస్ ప్రభుత్వం తరలించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.ఈ ఆస్పత్రి తరలించడం వల్ల నారాయణపేట ప్రజలకు ఎంతో నష్టం వాటిల్లు తుందన్నారు.బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని మెడలు వచ్చి తిరిగి ఆస్పత్రి ఏర్పాటు చేయించే బాధ్యత పూర్తిగా తనదేనని మరోసారి గుర్తు చేశారు.నారాయణపేట జిల్లాను రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందని ఇదే కనుక జరిగితే నారాయణపేట అగ్నిగుండంగా మారుతుందని తానే నాయకత్వం వహించి జిల్లా పోకుండా పోరాటం చేస్తానని అన్నారు.తన హయంలో జరిగిన అభివృద్ధి తప్ప గత రెండు సంవత్సరాల కాలంలో నారాయణపేటలో ఒక్కటంటే ఒక్క ఇటుక పెట్టీ గంపెడు సిమెంట్ పని చేసిన దాఖలు లేదన్నారు.కాంగ్రెస్ బూటకపు హామీలను ఇప్పటికే ప్రజలు గమనిస్తున్నారని,మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బీఫారంలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల గైర్హాజరు మూలంగా బొగ్గు ఉత్పత్తికి విఘాతం

మందమర్రి ఏరియాలో జనవరి మాసంలో 80 శాతం బొగ్గు ఉత్పత్తి

ఏరియా జీఎం రాధాకృష్ణ



**మందమర్రి,జనవరి31(సూర్యరేఖ) :** భూగర్భ గనులలో ఉద్యోగుల గైర్హాజరు మూలంగా బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగుతుందని,ఈ సమస్యను పరిష్కరించడానికి యూనియన్ నాయకులతో కలిసి ముందుకు వెళ్తున్నట్టు ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ స్పష్టం చేశారు .ఏరియాలోని జీఎం కార్యాలయంలో శనివారం ఉత్పత్తి ఉత్పాదకతపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందమర్రి ఏరియాలోని భూగర్భ,ఉపరితల గనుల్లో గత జనవరి మాసానికి గాను నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల్లో 80 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని తెలిపారు.శాంతిఖనిలో 10 వేల టన్నులకు గాను 1170 టన్నులు,కేకే 5 గనిలో 20 వేల టన్నులకు గాను 20185 టన్నులు, కాసిపేట గనిలో 20 వేల టన్నులకు గాను 13 వేల 49 టన్నులు,కాసిపేట 2 గనిలో 17 వేల టన్నులకు గాను 11956 టన్నులు కేకే ఓసిపి లో 1.9 లక్షలకు గాను 1.58 టన్నులు సాధించినట్లు ఆయన తెలిపారు .ఏరియాలో 44 రేకుల బొగ్గు రవాణా జరిగినట్టు తెలిపారు.వార్షిక సంవత్సరంలో ఇప్పటి వరకు నిర్దేశించిన లక్ష్యానికి గాని 65 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించా మని,ఉద్యోగులు అధికారులు యూనియన్ నాయకుల సహాయ సహకారాలతో భూగర్భగ నుల్లో 100 శాతం బొగ్గు ఉత్పతి సాధించడానికి కృషి చేస్తున్నామన్నారు. గైర్హాజరు శాతాన్ని తగ్గిం చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,ప్రతి ఉద్యోగి ఉత్పత్తి పనిగంటలను సద్వినియోగం చేసుకొని సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం జీఎల్ ప్రసాద్ ,ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జ,డీజీఎం పర్సనల్ అశోక్,ఐఈడి డీజీఎం కిరణ్ కుమార్,సివిల్ ఎస్ఈ శ్రీధర్,సీనియర్ పిఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం.

- రాంపూర్ గ్రామ సర్పంచ్ నెల్లిరాజు...





**కొల్చారం,జనవరి31(సూర్యరేఖ) :** ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే నా లక్ష్యమని కొల్చారం మండలంలోని రాంపూర్ గ్రామ సర్పంచ్ అన్నారు.గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దడమే నా లక్ష్యం గ్రామంలో తాగునీటి సమస్యలున్న నాలుగో వార్డులో బోర్ వేయిం చారు కొబ్బరికాయ కొట్టి ప్రారంభి ంచారు.అనం తరం సర్పంచ్ మాట్లా డుతూ..గ్రామంలో సీసీ రోడ్డు, ఇరువైపులా మరో వేయించడం జరిగిందని అన్నారు.పారిశుద్ధ్య కార్మికులతో గ్రామంలో మురికి కాలువలు తీయి ంచడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ప్రజల ప్రజల కోసం గ్రామంలో ఉండి ఏ సమస్యలున్న అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కారం అయ్యేంతవరకు కృషి చేస్తానని తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులు ఏఈ మైముద్ లైన్మెన్ అప్సర్ గ్రామంలో తిరిగి గ్రామంలో ఎక్కడెక్కడ కరెంటు స్తంభాలు అవసరం ఉన్నాయో పరిశీలించారు.ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ అధికారి హామీ ఇచ్చారు.రాంపూర్ గ్రామంలో ఇంద్రా నగర్ కాలనీలో మెయిన్ లైన్ ఇండ్లపై నుంచి వెళ్లడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని విద్యుత్ శాఖ అధికారికి తెలియజేశారు. ఉప సర్పంచ్ శ్రీశైలం,వార్డు సభ్యులు రాందాస్, స్వరూప్ ,బాలమణి,మంగమ్మ,సాయిలు,సునీత గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,